ఆంధ్రపత్రిక

J17367

Founder: K. NAGESWARA ROW — SUNDAY EDITION

Vol 26. ANDHRA PATRIKA, MADRAS. 3rd APRIL 1949 No. 3

ఆఫ్ఘనిస్థాన్‌తో పాకిస్థాన్ సంబంధాల విషమ పరిస్థితి



రాజాస్థాన్ సంస్థానసమాఖ్య రాజప్రముఖ్ జయపూర్ మహారాజా, సంస్థాన శాఖామంత్రి సర్దార్ పటేల్.

కరాచీలో నిఖరు ఆఫ్ఘన్ రాయబార ఉద్యోగి స్వదేశ ప్రయాణం

పెషావర్‌లో వాణిజ్యప్రతినిధి కార్యాలయం ముందు ప్రతికూలప్రదర్శనం

కరాచీ, ఏప్రిల్ 1: ఇదివరకే విషమించివున్న ఆఫ్ఘనిస్థాన్ పాకిస్థాన్ సంబంధాలు నేటి రాత్రితో మరీ పూర్తిగా విషమించినవని చెప్పవచ్చు: ఆఫ్ఘన్ రాజకీయ ప్రతినిధి అబ్దుల్ హమీద్ మఫ్తూర్ స్వదేశానికి తిరిగిపోతూ ఇక్కడ ఈ రాత్రి విందొకటి ఏర్పాటు చేశాడు. ఈ ఆదివారంనాడు ఇతడు ఆఫ్ఘన్ రాజధాని కాబూల్‌కు వెళ్ళిపోతున్నాడు.

కరాచీలోని ఆఫ్ఘన్ రాయబారి సర్దార్ షాహవాలీఖాన్, ఆయన సలహాదారు కాబూల్‌కు ఇదివరకే వెళ్లారు. స్వదేశానికి తిరిగి వెళ్లుతున్న కరాచీలోని ఆఫ్ఘన్ రాజకీయ వేత్తలలో అబ్దుల్ హమీద్ మఫ్తూర్ ఆఖరువారు. అనుభవజ్ఞులైన ఆఫ్ఘన్ రాజకీయప్రతినిధులలో ఒక్కరుకూడా ఇక కరాచీలో వుండరన్నమాట.

ప్రతికూల ప్రచారం

పాకిస్థాన్‌కు ప్రతికూలంగా కాబూల్ రేడియో ప్రచారం చేసిన ప్రకటనలన్నిటినీ గతమాసంలో ఆఫ్ఘన్ రాయబార కార్యాలయం ఇక్కడవున్న విదేశీ రాయబారులకు పంచిపెట్టింది. పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రంలోని కొండజాతులపై పాకిస్థాన్ సైనికబలాలు అనేక ఘోర కృత్యాలు జరిపినవనీ, "పాకిస్థాన్ విమానాలు నిరాయుధులైన కొండజాతి స్త్రీలపైనా, బాలబాలికలపైనా బాంబుల వర్షం కురిపించినవనీ ఈ రేడియో ప్రకటనలలో ఆఫ్ఘనిస్థాన్ ఆరోపణలు చేసింది.

నేడు పెషావర్ నగరంలోని ఒక మసీదులో నమాజుకోసం చేరిన వేలాది ప్రజలు ప్రార్థనను చైతంయస్థలలో ఆపి వేసి ఆఫ్ఘన్ వ్యాపార ప్రతినిధి కార్యాలయం ఎదుట ప్రతికూల ప్రదర్శనలు జరపడానికి వెళ్లారు.

పాకిస్థాన్ పట్ల ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వం చూపుతున్న ప్రతికూలధోరణికి ఆక్షేపణసూచకంగా వీరు నినాదాలు చేశారు.

ఇంతేగాక, వీరు ఆఫ్ఘన్ రాజ్య సింహాసనాన్ని ఎప్పుడో 1029 లోనే దేశంవదలి ప్రవాసిగా వెళ్లిన మాజీరాజు అమానుల్లాఖాన్‌కు కట్టపెట్టడం అవసరమనికూడా కేకలువేశారు.

సరిహద్దురాష్ట్ర కొండజాతి ప్రముఖులు ఏడుగురు నిన్న పెషావర్‌లో ఒక ప్రకటన చేస్తూ, పాకిస్తాన్‌పట్ల ఆఫ్ఘనిస్థాన్ ధోరణి మారడం అవసరమని కోరారు.

ఆఫ్ఘన్ సింహాసనంపై మాజీరాజు అమానుల్లాఖాన్‌కు మాత్రమే హక్కు వున్నదనికూడా ఇదే ప్రకటనలో అన్నారు. ఆఫ్ఘన్ సింహాసనాన్ని ప్రస్తుతం జాహిర్‌ఖాన్ అధిష్ఠించివున్నాడు. ఆఫ్ఘనిస్థాన్ జాహిర్‌ఖాన్ నిరంకుశపాలన క్రింద ఇక్కట్లపాలవుతున్నదని తమ వాదనను బలపరుచుకున్నారు.

పాకిస్థాన్ పశ్చిమ సరిహద్దున బ్రిటిష్ సైనిక శాశ్రయాలు

రష్యా ఆరోపణకు సమాధానం

కరాచీ, ఏప్రిల్ 1: ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దున పాకిస్థాన్ భూభాగంలో బ్రిటిషు ప్రభుత్వం సైనిక శాశ్రయనిర్మాణం సాగిస్తున్నట్లు సోవియెట్ రష్యా చేసిన ఆరోపణలు 'పచ్చికల్పన' అని బ్రిటిషు అధికార ప్రతినిధి వ్యాఖ్యానించాడు. సోవియట్ రష్యా పత్రిక "న్యూ టైమ్స్"లో ఈ ఆరోపణలు జరిగినవి. అమెరికన్ పోటీకి తట్టుకోవలెనని బ్రిటన్ ఆఫ్ఘనిస్థాన్‌లో అత్యంత రహస్యంగా పాకిస్థాన్ సరిహద్దున ఎత్తువేసింది అని ఆరోపణలలో వున్నది.

కరాచీలోని అమెరికన్ రాయబార కార్యాలయోద్యోగి "న్యూటైమ్స్" ఆరోపణ అసత్యమనీ ఆఫ్ఘనిస్థాన్‌లో విమానాశ్రయ స్థాపనకై అమెరికా తాపత్రయ పడటం లేదనీ అన్నాడు. ఇది కేవలం రష్యా చేస్తున్న ప్రచారం మాత్రమేనట.

బీహారు జమీందారీ బిల్లుసవరణలు

కేంద్ర ప్రభుత్వం తిరిగి రాష్ట్రానికి పంపినది

పాట్నా, ఏప్రిల్ 2: గనులు, ఖనిజాలు, జమీందారులకు ఇవ్వవలసిన పరిహారం మొదలైన విషయాలలో అనేక సవరణలను సూచిస్తూ భారతప్రభుత్వం బీహారు రాష్ట్ర జమీందారీ రద్దు బిల్లును తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి పంపినట్లు తెలుస్తున్నది. బీహారు రాష్ట్ర ఉభయ శాసనసభలూ ఇదివరకే ఈ బిల్లును ఆమోదించివున్నవి.

1948 జులైలో ఢిల్లీకి గవర్నర్ జనరల్ ఆమోదార్థం పంపబడినది.

కొత్తసూచనలపై రాష్ట్ర శాసన సభలో త్వరలోనే సవరణలు ప్రతిపాదింపబడగలవు. (అ. ప్రె.)



రాజాస్థాన్ సమాఖ్య రాజప్రముఖ్ చేత సర్దార్ పటేల్ రాజప్రమాణము స్వీకరింపచేయుట.

యూరప్‌కు మార్షల్ పథకసహాయం తగ్గింపు ప్రతిపాదన ఓటమి

హాలెండుకు ఇస్తున్న సహాయంపై అమెరికన్ సెనెట్‌లో తీవ్ర విమర్శ

వాషింగ్టన్, ఏప్రిల్ 1: ఐరోపాపునరుద్ధరణ కార్యక్రమానికిగాను, మార్షల్ ప్రణాళిక యీ సంవత్సరం కేటాయించిన మొత్తంలో నూటికి 15వంతులు తగ్గించాలని కోరుతూ, అమెరికా సెనేట్ సభలో చేయబడిన ప్రతిపాదన నేటిరాత్రి వీగిపోయినది. ఈ ప్రతిపాదనకు ప్రతికూలముగా 68 ఓట్లు, అనుకూలముగా 14 ఓట్లు వచ్చినవి. సెనెట్‌లో జరిగిన చర్చసందర్భములో సభ్యులు హాలెండును తీవ్రంగా విమర్శించారు. ఇండోనీసియాలో నెదర్లాండ్ నీచాతినీచమైన సామ్రాజ్యవాదపు చేష్టలు చేస్తున్నదని, సెనెటర్ వెయినీ మోర్స్ అన్నాడు. ఇండోనీషియా విషయంలో భద్రతామండలి తీర్మానాలను, శిరసావహించేసరకూ, నెదర్లాండ్‌కు మార్షల్ ప్రణాళిక ఆర్థికసహాయం నిలిపివేయాలని మాకిస్తా ఓవెన్ బ్రూస్టర్ ఒక ప్రతిపాదన చేశారు.

ఈ ప్రతిపాదనను బలపరుస్తూ సెనెటర్ మోర్స్, ఐక్యరాజ్యసమితి ప్రణాళిక సూత్రాలకు విరుద్ధంగా ఇండోనీసియాలో హీనాతిహీనమైనచరిత్ర సృష్టించుకొన్న దేశానికి ఆర్థికంగా సహాయపడే పాపానికి మనం ఒడిగట్టకూడదని హెచ్చరించాడు.

"మార్షల్ ప్రణాళిక క్రింద ఆర్థిక సహాయం కొనసాగించడానికి, ఇండోనీసియాలో వచ్చిన ప్రవర్తన అమెరికా [illegible] పొందాలని అర్థంకాదు. కాని, ఇండోనీసియా ప్రజలను కొల్లగొట్టడానికి అనుమతించకపోయే పక్షంలో, ప్రపంచ స్వాతంత్ర్యరక్షణ అనే ఉదాత్త కృషిలో పాల్గొనబోనని చెప్పే దేశానికి మన మెలా సహాయపడగలం? ఇలా సహాయం చేసినట్లయితే, మనం సరాసరి రష్యావలలో పడటం తప్ప వేరేమీ ఉండదు. స్వాతంత్ర్యప్రియులైన ప్రజల స్వాతంత్ర్యాన్ని కాలరాచే దేశానికి మా సహాయంలేదని అమెరికా, హాలండ్‌కు నిర్మొగమాటంగా చెప్పాలి" అని మోర్స్ అన్నాడు.

కొన్ని ఆహారవస్తువులకు అమ్మకాలపన్ను మినహాయింపు

స్థిరాస్తి అమ్మకాలపై పన్ను వేసే ఉద్దేశ్యము ప్రభుత్వం మానుకొన్నది

చెన్నపట్నం, ఏప్రిల్ 1: ఇదివరలో కొన్ని ఆహారపదార్థములమీద, మొదటి అమ్మకము సమయమున విక్రయపన్ను వేయబడెను. ఆదాయమును ఎక్కువచేసే కొను తలంపుతో ఆ ఏర్పాటును రద్దుచేసి ఆపదార్థములకుకూడ అమ్మకంపన్ను విధింపబెట్టెనని బడ్జెటు సమయమున ఆర్థిక మంత్రి తెలిపెను. ఇపుడు ఆసంకల్పమును విరమించుకొనవచ్చునని తెలియుచున్నది.

ఆపదార్థములు ఏవి అనగా కొంకాయలు, నూనెగింజలు (వేరుసెనగ, జీడిపప్పు తప్ప) చెరకు, మిరప కాయలు, కాఫీ, రబ్బరు, బంగాళా గుంపలు, మిరియాలు, పసుపు, అరటిపండ్లు.

పై పదార్థములకు యిదివరకు యుంచిన అమ్మకాల పన్ను మినహాయింపు తొలగించరాదని శాసనసభలో సభ్యులు విమర్శలు గానించియుండిరి. బడ్జెటు విమర్శల దృష్ట్యా రాష్ట్రంలో అమ్మకాలపన్ను స్కీమును ప్రభుత్వము వారు పునరాలోచన గావించవచ్చు.

పట్టణ ప్రాంతాలలో స్థిరాస్తుల అమ్మకాలు జరిగేటప్పుడు 1938 సంవత్సరం నుండి అమ్మకం జేసేనాటికి ఆ ఆస్తివిలువ ఎంత పెరిగి యున్నదో ఆ మొత్తంలో పాతిక భాగము పన్ను క్రింద వసూలు చేయ సెంచిన ఉద్దేశ్యమును మునిసిపాలిటీలు పాంచాయితీలందు యుండుపన్నుమీద 12% అదనపు పన్ను విధింపదలచిన తలంపును మానుకొనుటకును ప్రభుత్వము నిశ్చయించినట్లుకూడా తెలియుచున్నది.

తపాలా రేట్లు

ఇండియాలో బట్వాడా కావలసిన కవర్లు, కార్డులకు చెల్లింపవలసిన పోస్టేజి 1949 ఏప్రిల్ 1 వ తేదీనుండి ఈ క్రింది విధముగా మార్చబడినవి.

కవర్లు .... మొదటి తులం		.... రెండు అణాలు
	ప్రతి అదనపు తులముకుగాని భాగమునకుగాని	.... ఒక అణా
పోస్టుకార్డు		.... తొమ్మిది పైసలు

ఇండియాలో కవర్లకు పోస్టుకార్డులకు అదనముగా సర్చార్జిగాని, విమానపు రుసుము గాని చెల్లింపనవసరములేదు. సాధ్యమైన చోట్లనంతటను అవి సామాన్యముగా విమానములోనే తీసికొనిపోబడును. వాటిమీద నీలము "ఎయిర్‌మెయిల్" చీటి అవసరములేదు.

ఇండియాలో ప్యాకెట్లను వార్తాపత్రికలను, మొ॥ వాటిని తపాలారేట్లు విమానరుసుము యిచ్చినచో పంపవలెను. వాటిమీద నీలము ఎయిర్ మెయిల్ చీటీలు అంటించవలెను. అవి విమానంలో రవాణా కావలెనంటే, అవసరమైన విమానపు రుసుము చెల్లించవలెను.

ఇండియన్ పోస్టు అండ్ టెలిగ్రాఫ్సు శాఖవారిచే ప్రకటింపబడినది.

అట్లాంటిక్ రక్షణ ఒడంబడికపై వాషింగ్టన్‌లో 12రాజ్యాలవిదేశాంగ మంత్రుల కడపటి సమాలోచనలు

వాషింగ్టన్, ఏప్రిల్ 1: అట్లాంటిక్ రక్షణ యూనియన్‌లో చేర నిశ్చయించుకొన్న 12 రాజ్యముల విదేశాంగ మంత్రులు నేడిచ్చట సమావేశమవుతున్నారు. ఇరు వదియేండ్లపాటు అమలులో ఉండే అట్లాంటిక్ రక్షణ ఒడంబడికపై సోమవారం నాడు చేవ్రాలు పెట్టబోయేముందుగా, యీ విదేశాంగమంత్రులు ఒడంబడికను సంబంధించిన అంశములపై తుది సంప్రదింపులు జరిపెదరు.

పదివంతుల పదజాలముతో నిండియున్న ఒడంబడిక ప్రతిని పాఠమును పరిశీలించి ఆమోదించుట వీరి ప్రధానకర్తవ్యం. ఒడంబడికను అమలు జరుపుటకు గాను ఉత్తర అట్లాంటిక్ కౌన్సిల్, రక్షణ కమిటీలు, ఎల్లకాలము పనిచేసే ప్రధాన కార్యాలయము, యీ మొదలుగాగల సహా శాశ్వత సంస్థలను నెలకొల్పేవిషయంకూడా వీరు చర్చిస్తారు. ఇటలీ, [illegible] ఐస్‌లాండ్, పోర్చుగల్ ప్రతినిధులు అమెరికా, కెనడా, బ్రిటన్, ఫ్రాన్సు, బెల్జియం, హాలండ్, లక్సెంబర్గ్, నార్వే దేశముల ప్రతినిధులతో ప్రథమ పర్యాయంగా, యీ ఒడంబడిక సంప్రదింపులలో పాల్గొంటున్నారు. ఒడంబడికను అమలుజరిపే విషయం చర్చించడానికిగాను, యీ దేశముల విదేశాంగ మంత్రి [illegible]

[2 వ పేజీ చూడుము]

త్రిచీలో పెద్దవాన

తిరుచునాపల్లి, ఏప్రిల్ 2: ఇక్కడ నేడు మూడుగంటలసేపు పెద్దవర్షం పడిసి ప్రజల తాపాన్ని తగ్గించినది. నగరంలోని పల్లపు ప్రాంతాలు జలమయమైనవి. మూడున్నర అంగుళాల వర్షం పడినట్లు స్థానికపరిశోధనశాల తెలుపుతున్నది.

ఇజ్రేల్‌తో సమష్టి సంధిసంప్రతింపులకు అరబ్ రాజ్యాల నిరాకరణ

మధ్యవర్తి సంఘసభ్యుల నిరాశాభావం

లేక్‌సక్సెస్, ఏప్రిల్ 1: ఇజ్రాయిల్‌లో 'శాంతి సేవిక' సమావేశమునకు తాము హాజరయ్యేదిలేదని, అరబ్ రాజ్యాలు ఐక్యరాజ్యసమితి పాలస్తీనా మధ్యవర్తి సంఘానికి వర్తమానం పంపినట్లు, విశ్వసనీయ అరబ్ వర్గాలద్వారా నేటి రాత్రి తెలియవచ్చినది. అరబ్ రాజ్యాలు పంపినసమాధానాన్ని, సమితి పాలస్తీనా మధ్యవర్తిసంఘం యీరోజు మధ్యాహ్నం పరిశీలించినదట. ఇజ్రాయిల్‌తో సమష్టిగా సంధిసమాలోచనలు సాగించుటకుగాను శాంతి సేవిక సమావేశంజరుపుట ఉచితమని అరబ్ కొంది [illegible] సమస్యకూడా యీ సమావేశంలో చర్చించవచ్చును. కనుక, యీ సమావేశ

(2-వ పేజీ చూడుము)

పాకిస్థాన్‌కు మారిన హైద్రాబాద్ సెక్యూరిటీలు

అంతరదినివేశసభలో చర్చ

కరాచీ, ఏప్రిల్ 1: ఢిల్లీలో నేడు జరుగుచున్న అంతరదినివేశ సమావేశంలో చర్చించడానికి పాకిస్థాన్ ప్రభుత్వం 9 అంశాలను ప్రతిపాదించినట్లు పాకిస్థాన్ రేడియో ప్రకటిస్తున్నది. వీటిలో పాకిస్థాన్ ప్రభుత్వానికి లోగడ బదిలీచేయబడిన హైద్రాబాద్ సెక్యూరిటీల సమస్యకూడా ఒకటి.

సంస్థాన ప్రభుత్వపాఠశాలలలో ప్రాంతీయభాషలో విద్యాబోధన

హైదరాబాద్, ఏప్రిల్ 1: 1949 జూన్‌నుండి హైదరాబాద్ సంస్థానంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలన్నిటిలోను విద్యాబోధన ప్రాంతీయభాషలో జరిపించవలసిందిగా హైదరాబాద్‌లోని 17 మంది ప్రముఖనాయకులు ప్రభుత్వానకు విజ్ఞప్తిచేసిరి. వీరిలో సంస్థాన కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులుకూడా కలరు. ఈనాయకులు ఒక ప్రకటన చేయుచు, దీనిని అమలుజరుపుటలో ఎటువంటి విలంబనం జరుగదనీ, ప్రభుత్వం యింకను ఏమీ అభ్యంతరం చెప్పదనీ, ఆశించుచున్నామని తెలియజేసిరి.

ప్రాంతీయ భాషలలో పాఠ్యగ్రంథాలు ప్రక్కనున్న రాష్ట్రాలలో లభ్యంకాగలవనీ, కొన్నిపుస్తకాలు యిప్పటికప్పుడే కొన్ని పాఠశాలల్లో ఉపయోగించబడుచున్నవనీ తెలియజేసిరి. "ఇక ఉపాధ్యాయుల సంగతి. ప్రభుత్వం ప్రాంతీయ భాషలలో విద్యాబోధన జరిపించవలెనని నిర్ణయించేయెడల యిదికూడ సులభంగా పరిష్కారం కాగలదు. ఇప్పుడున్న ఉపాధ్యాయులలోనే సగం మంది ప్రాంతీయభాషల్లో విద్యాబోధన చేయగలవారున్నారు." అని ఆప్రకటనలో తెలియజేయబడెను.



గంటల పంచాంగం

విరోధి సం॥ చైత్ర శు॥ పంచమి
1949 సం॥ ఏప్రిల్ 3 ఆదివారం
ఆ॥ పంచమి 21-0 కృత్తిక స 8-36 వర్జ్యం రా 8-42 ల 4-25 కు.
శు॥ షష్ఠి ఏప్రిల్ 4 సోమవారం
సో॥ పంచమి ఉ 6-24 రోహి ప 11-15 వర్జ్యం సా 5-5 ల 6-45 కు.

ఆంధ్రపత్రిక
విరోధి సం॥ చైత్ర శు॥ పంచమి
ఆదివారం

సంస్థానములు భాషారాష్ట్ర విభజన

రాజస్థాన్ యూనియన్ ఆరంభముతో కలిగిన సంతోషము కొచ్చిన్ ట్రావన్‌కూరు సంస్థానములు సమైక్య మగుటకు అంగీకరించినవను వార్తతో ద్విగుణీకృత మగుచున్నది. దీనితో సంస్థానముల సమాఖ్యసంఖ్య ఏడింటికి పెరిగినది. ఇంతటితో సంస్థానముల సమాఖ్యపథకము పూర్తి అయిన దనవచ్చును. నేటి భారతదేశ రాజకీయ స్వరూపము 7 సంస్థానముల సమాఖ్య, 4 సంస్థానములు, 9 రాష్ట్రములు, 4 ఛీఫ్ కమీషనర్ పాలన ప్రాంతములతో కూడి యున్నది. మరి ఏడు చిన్న సంస్థానము లున్నవి. అవి నేడో రేపో ప్రక్క రాష్ట్రములలో కలిసిపోక తప్పదు. భోపాలుకూడ కేంద్ర ప్రభుత్వ పరిపాలనక్రిందకే వచ్చే సూచనలు కనబడుచున్నవి. కాబట్టి ప్రస్తుతమునకు పూర్తిగా నిలబడు సంస్థానములు హైదరాబాదు, కాశ్మీరు, మైసూరు మాత్రమే. భారత యూనియన్ సంపూర్ణాంతర్భాగముగ తప్ప ఏ సంస్థానమునకు భవిష్యత్తు అనునది లేదు. ఏ సంస్థానాధీశుని కైనా సొంతవైకమునిషయమున కొన్ని ప్రత్యేక సదుపాయములు చూపిన అవి ప్రస్తుతమున్న సంస్థానాధీశుల జీవితకాలము వరకేనని సర్దార్ పటేలు తెలిపియుండెను. 1947 సం॥ము ఆగస్టు పూర్వమున్న సంస్థానాధీశుల స్థితిని నేటి వారి పరిస్థితిని పోల్చిచూచిన ఎంతటి అసాధారణ మార్పు కలిగినదో వేరుగ వర్ణించ నవసరము లేదు. ప్రజాసత్తాకము శీఘ్రవేగముతో పురోగమించుచున్న దనవచ్చును.

సంస్థానములు పూర్తిగ భారత యూనియన్ అంతర్భాగము లగుటతో ఇక చేయవలసినది రాష్ట్ర పునర్నిర్మాణము. కొచ్చిన్ ట్రావన్కూరు నాయకులు, మదరాసు రాష్ట్రములోని మలబారు ప్రాంతములను తమ సమాఖ్యలో కలిపి అఖిల కేరళ రాష్ట్రము ఏర్పడుటకు కొచ్చిన్ ట్రావన్కూరు సమాఖ్య మొదటిమెట్టుగా భావించిన అది సహజము. కాని సంస్థానేతర ప్రాంతము దేనికూడ సంస్థాన పరిపాలనక్రిందకునన్న చెప్పుట అసంభవమని సర్దార్ పటేల్ తెలిపియుండెను. మైసూరు సంస్థానాధిపత్యమునన కర్ణాటక రాష్ట్రము ఏర్పడవలెనని కర్ణాటకులు చేసిన సూచన సర్దార్ పటేలుకు నచ్చలేదని తెలిసినది. ఈ అభిప్రాయం సహజమనుటలో సందేహము లేదు. వాస్తవమునకు సంస్థానేతర ప్రాంతమునందే సంస్థానము చేరుట సక్రమమైన మార్గము. ఇంతవరకు అదే మార్గమును భారత సంస్థాన శాఖ అనుసరించినది. అయితే సంస్థాన ప్రాంతము పెద్దదై, రాష్ట్రింలోని ప్రాంతము అతిస్వల్పమై నప్పుడు గత్యంతరము సంస్థానములో చేరుటేగదా!

లేని యెడల సంస్థానమును కూడ ఉన్న బహుభాషారాష్ట్రముగా చేర్చుట జరిగి ఆపిమ్మట భాషారాష్ట్ర నిర్మాణము ఏర్పడుట తటస్థించును. సర్దార్ పటేల్ కార్యక్రమము అది కావచ్చును. కొచిన్ తిరువాన్కూరు సమ్మేళనము భాషారాష్ట్ర నిర్మాణమునకు దోహదమిచ్చు కార్యమని చెప్పవలసియున్నది. భాషారాష్ట్ర నిర్మాణము చేయక, ఇప్పుడున్న బహుభాషా రాష్ట్రమునకే సంస్థానములను కలిపిన పరిపాలనా నిర్వాహణకు అలవికాని తంత ప్రాంతము ఏర్పడును.

బహుశః హైదరాబాద్ ప్రజ తమ సంస్థాన భవిష్యత్తునుగురించి అంత్యనిర్ణయమును చేయువరకును భాషారాష్ట్ర నిర్మాణ కార్యకలాపము ఉదృతముగ జరుగక పోవచ్చును. ఈ సంస్థానమును భాషా ప్రాంతములుగ విభజించవలెనను ఆందోళన యున్నది. అలా విభజించిన ఆయా భాషా ప్రాంతములను ప్రక్క రాష్ట్రములకు కలుపక పోయిన పక్షమున ప్రయోజనము లేదు. అందువల్లనే సంస్థానేతర ప్రాంతము దేనిని సంస్థాన ప్రాంతముతో కలుపకూడదను అభిప్రాయమునకు కారణమై యుండవచ్చును. హైదరాబాద్ సంస్థాన భాషా ప్రాంత విభజన జరిగినప్పటికీ, ఆ ప్రాంతములు ప్రక్కన ఉన్న రాష్ట్రములందు కలిపినప్పటికీ నామమాత్రముగ సంస్థాన మనునది యుండవచ్చును. హైదరాబాద్‌పైన నిర్మాణము కావలసిన నాలుగు భాషారాష్ట్రములకు సంబంధ మున్నది. ఆంధ్ర రాష్ట్రమునకు, మహారాష్ట్రమునకు సంస్థాన ప్రాంతములను ముందు రాష్ట్రముతో కలిపి తరువాత ప్రత్యేక రాష్ట్రము నుసృష్టించ నవసరము లేదు. రాష్ట్ర ప్రాంతములనుండే తక్షణము ప్రత్యేక రాష్ట్రములను నిర్మించుటకు తగినంత విస్తీర్ణ మున్నది. కేరళ రాష్ట్రమునకువలె రెండు సంస్థానములు కలిపి, రాష్ట్రమునుండి, కొంత ప్రాంతమును కలుపనవసరము లేదు. కర్ణాటక రాష్ట్రమువలె రెండు సంస్థానములనుండి, రెండు రాష్ట్రములనుండి ప్రదేశము చేర్చ నవసరము లేదు. కాబట్టి ఆంధ్రరాష్ట్రమును సత్వరము ఏర్పాటు చేయుటకు అభ్యంతర ముండజాలదు. నాయకత్రయ కమిటీ ఈ అంశమును విస్మరించదని విశ్వసింపవచ్చును. ఆంధ్ర రాష్ట్రమేర్పడిన పిమ్మట హైదరాబాద్ తెలుగు జిల్లాలను దానితో సమ్మేళన మొనర్చవచ్చును.

ఆహారపదార్థముల కల్తీనేరములు

చెన్నపట్నం, ఏప్రిల్ 1: ఆహార పదార్థముల కల్తీనిరోధ చట్టక్రింద 23-3-49తో అంతమైన వారములో నగరమందు 69 కేసులను మేజిస్ట్రేటులు పరిష్కరించిరి. నేరస్థులను కోర్టు ముగియువరకు ... రూ. 140 వరకు ... అమ్మినందుకు 24 మందికి రూ. 10 నుండి 600 వరకు జరిమానా వేసిరి. ... పాలలో నూటికి 71 ... రూ. 100 ... కల్తీచేసిన ... కల్తీచేసిన ... 3 కేసులలో కూడా 25 ... 160 వరకు మేజిస్ట్రేటులు జరిమానా విధించిరి.

ప్రపంచంలోని నిమ్న జాతులకు ఆర్థిక సహాయం

సర్ రామస్వామి మొదలి యారుగారికి విజ్ఞప్తి

బోస్టన్, ఏప్రిల్ 1: నేడు మెసాఛుసెట్స్ సాంకేతిక కళాశాలలో "నిమ్న స్థితియందున్న ప్రపంచ జాతులఅభివృద్ధి" గురించి చర్చ జరిగెను. ఈదర్భంలో సర్ రామస్వామి మొదలియారుగారు ప్రసంగిస్తూ, వెనుకబడియున్న దేశముల అభివృద్ధికై ఐశ్వర్యవంతమైన దేశములన్నీ సర్వశక్తులా సహాయము చేయవలెనని హృదయంగమముగా విజ్ఞప్తి చేసిరి. 4 వేల మంది శాస్త్రవేత్తలతోకూడిన ఆ సభ రామస్వామి మొదలియారుగారి వక్తృత్వమునకు చకితమై వార్షధ్వానములతో పిక్కటిల్లిపోయింది. రామస్వామి మొదలియారుగారు సవినయంగా ఉపన్యసించిరి:— యుద్ధము వచ్చినప్పుడు అమెరికా బ్రిటన్‌లేకాకుండా ఇండియా, హాలెండు వంటి బీదదేశములు కూడా ఎక్కడెక్కడి డబ్బూ తవ్వి తీసుకొని వచ్చి మంచినీళ్ళ ప్రాయముగా ఖర్చుచేయును. కాని శాంతికాలంలో అభివృద్ధి కార్యక్రమముల క్రింద డబ్బు ఖర్చుచేయ వలసి వచ్చేసరికి ఒక చిల్లిగవ్వ అయినా చేతిలో లేదనీ, ఈ కార్యక్రమముల నిర్వాహణకు ఏవో అనేక క్రమణీయమైన అవరోధములు ఉన్నవని చెప్పుదురు. అధోగతియందున్న జాతులను ఉద్ధరించడం మానవసహజమైన ప్రాకృతిక ధర్మం.

ఈనాడు అనేక దేశములు విదేశములలో వలస రాజ్యములు స్థాపించుకొని పరజాతీయులను స్వార్థమునకై పీడించుకొని తినుచున్నవి. ఇది ఎవ్వరూ కాదనలేరు. కేవలం ఆ వలస దేశములలోని ప్రజల క్షేమము కోసి తాము అక్కడ రాజ్యము చేయుచున్నామని పాలకదేశ మేదైనా హృదయ సాక్షిగా చెప్పగలదా?

పాలకజాతి ఎంత ఔదార్యవంతమైన జాతియైనా పాలితజాతికి ఆత్మవినాశం తప్పదు. ఈ "ఆత్మహత్యా కళంకం నరమాంస భక్షణకన్న కూడా దారుణమైన కళంకం."

అగ్రజాతులకు అధోజాతులకు మధ్య వ్యత్యాసం చిరస్థాయిగా ఉండక తప్పదని యు. పి. మాజీగవర్నరు లార్డ్ హైలీ అన్న మాటలను విమర్శిస్తూ మొదలియారుగారు ఇట్లనిరి:— 50 ఏళ్ల క్రింద అమెరికాకన్న బ్రిటనే చాలా సంపన్నమైన దేశం. కాని ఈనాడు ఆ బ్రిటన్‌కే అమెరికా దగ్గర సర్వసహాయములూ అర్థించవలసిన గతి పట్టింది.

నిమ్నస్థితియందున్న జాతుల అభివృద్ధి ఆయా దేశములలో రాజ్యము చేయుచున్న పాలకజాతుల కృషివలన సాధ్యం అవుతుందనుకోవడం భ్రమ. ఐక్యరాజ్యముల సమిష్టి ప్రయత్నం ద్వారాగాని లేక కొన్ని దేశ వర్గముల సాముదాయిక కృషిద్వారా గాని ఇది జరుగవలసి యున్నది.

మార్షల్ పథకం క్రింద ఐశ్వర్యవంతమైన దేశములకే ఆర్థికసహాయం చేయబడుచున్నది. గాని వెనుకబడియున్న దేశములు బాగుపడుట లేదు. అధోగతిలో ఉన్న ఈ జాతుల సంగతి ఏమిటని అడిగితే, పాలకజాతికి ఇస్తే పాలితజాతికి ఇచ్చినట్లు కాదా అని సమాధానం చెబుతారు. ట్రూమన్ చేయుచున్న సహాయం కమ్యూనిజమును అరికట్టుటకై ఉద్దేశించబడినది. కమ్యూనిజము సులభంగా వ్యాప్తి అయ్యే ఈ నిమ్న జాతులను ఉపేక్షచేసి సంపన్నస్థితిలో ఉన్న వారికి సహాయం చేయడం అసంగతం కాదా?

ప్రపంచంలో వెనుకబడియున్న ప్రాంతములకు సహాయం చేయవలెనని విజ్ఞప్తి చేస్తూ ట్రూమన్ చెప్పిన మాటలను పునశ్చరణచేసి ఇంతకన్న హృదయంగమంగా తాను తన మనోగత భావమును వెల్లడించలేనని రామస్వామి మొదలియారుగారు అనిరి.

ఆర్థిక సాంఘిక మండలిద్వారా సమితి యొక్క ఇతర శాఖలద్వారా ట్రూమన్ లక్ష్యములు ఫలించగలవని ఆశించుచున్నానని మొదలియారుగారనిరి. యుద్ధానంతరం ప్రపంచంలోని క్షీణస్థితి పాలితజాతులకు అమెరికావలె ఔదార్యంతో సహాయం చేసిన దేశం ఇంకొకటి లేదని రామస్వామి మొదలియారుగారు ప్రశంసించిరి.

గౌటిమాలలో కుట్ర

అనేకమంది సైనిక ఉద్యోగుల అరెస్టు

గౌటిమాలా, ఏప్రిల్ 2: ... ప్రభుత్వాన్ని ... 18 మంది ... అనేకమంది సైనికోద్యోగులను అరెస్టు చేసినట్లు ... ప్రకటన ...

కరెన్సీ నోట్లమీద రాజుగారి ముద్ర ఉండదు

అశోకస్తూప ముద్రిక

ఢిల్లీ, ఏప్రిల్ 1: ముకుంద బిహారిలాలు భార్గవాగారు నేడు ఇండియా పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు సమాధానముగా ఖజానా శాఖామంత్రి డా॥ జాన్‌మత్తయిగారు ఇట్లు చెప్పిరి.

భారతదేశ కరెన్సీ నోట్లమీద రాజుగారిముద్ర ఇకమీదట ఉండదు. దానికి బదులుగా సర్మచక్రంగల అశోకస్తూప ముద్రిక ఉండగలదు. ఈ క్రొత్తమాదిరి నోట్లు కొలది మాసములలోనే చలామణీలోనికి రాగలవు. నాణెముల నమూనాల మార్పును గురించికూడా ఆలోచనలో ఉన్నది. ఈ నాణెములమీద కూడా రాజుగారి శిఖాముద్ర తీసివేయడంకూడా జరుగవలసిన మార్పులలో ఒక అంశమై యున్నది.

ప్రస్తుతము అమలులోనున్న నోట్ల యొక్క నాణెములయొక్క లెక్క ప్రమాణమును మార్పుచేయుట జరుగదు. ఇప్పుడు అమలులోనున్న కరెన్సీనోట్లను వేనినికూడా చలామణీలోనుంచి రద్దు చేయుట జరుగదు. క్రొత్త నమూనా నోట్లతోబాటు పాతనోట్లుకూడా చలామణీలో ఉండగలవు.

హెచ్. వి. కామతు: నాణెములకు క్రొత్త నమూనాలు ఇంతవరకు గవర్నమెంటుకు ఎన్ని చేరినవి?

ఖజానా మంత్రి: ఆ విషయం ఇంకా ఆలోచనలో ఉంది.

హెచ్. వి. కామత్ గారు: నాణెము ముద్రాణ ప్రవీణుల కమిటీ నొకదానిని ఏర్పాటుచేయవలసిన అగత్యమును గూర్చి గవర్నమెంటు ఆలోచించిరా?

డా॥ మత్తయి: గవర్నమెంటుకు అట్టి కమిటీ యొకటికలదు.

త్యాగి: క్రొత్త కరెన్సీనోట్లు చలామణీలోనికి రాగానే రాజుగారి శిఖాముద్రగల పాతకరెన్సీనోట్లను ఉపసంహరించవలెనని గవర్నమెంటువారి సంకల్పమై యున్నదా?

ఖజానామంత్రి: గవర్నమెంటుకు అట్టి ఉద్దేశం లేదు.

తిరుమలరావుగారు: రాజుగారి ముద్రికకు బదులుగా గాంధిమహాత్ముని శిఖాముద్రను నాణెములమీద గాని, నోట్లమీద గాని వేయవలెననే అభిప్రాయం గవర్నమెంటుకు కలదా?

డా॥ మత్తయి గారు: అట్టి అభిప్రాయంలేదు. ఈ విషయమును గవర్నమెంటు బాగా ఆలోచించెను. నాణెములమీద గాంధిమహాత్ముని బొమ్మలేకుండా చేయుటనాలంగా దేశంలోని వివిధవర్గములవారి అభిమతములను అభిరుచులను ముఖ్యముగా గౌరవించవలసి యున్నది.

అట్లాంటిక్ సమాఖ్య చర్చలు

1వ పేజీ తరువాయి

త్రులు తరచు సమావేశమవుతుంటారని, అమెరికా విదేశాంగమంత్రి డీన్ ఏచిసన్ తలంచుచున్నాడు.

ఒడంబడికపై సోమవారంనాడు సంతకాలు జరుగనుండుటచేతను, మంగళవారంనాడు ఐక్యరాజ్యసమితి సమావేశమవుచుండుటచేతనూ, యీ వారాంతమునకూడా అమెరికా ప్రభుత్వ కార్యాలయాలన్నీ పనిచేయుచునే ఉండును. ఒడంబడికపై సంతకాలు జరుగుటకు పూర్వం, బ్రస్సెల్ ఒడంబడిక రాజ్యాల విదేశాంగ మంత్రుల సమావేశం జరుగవచ్చు.

అమెరికా విదేశాంగమంత్రి డీన్ ఏచిసన్ క్రితం రాత్రి బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఎర్నెస్టు బెవిన్‌ను, ఫ్రెంచి విదేశాంగమంత్రి రాబర్ట్ షూమన్‌ను, బెల్జియం విదేశాంగ మంత్రి హెన్రీ స్పాక్‌ను పోర్చుగల్ విదేశాంగమంత్రి సీజర్ డీ కెయిరో డీమటాను కలుసుకొని మాట్లాడాడు.

అట్లాంటిక్ యూనియన్ చేరితే, ఒడంబడిక నిర్దేశించే మిలిటరీ ఒప్పందాలను ఇటలీ నెరవేర్చగలదని, ఇటాలియన్ సంధి ఒడంబడిక షరతులకు భంగం లేకుండా ఇటలీ యీపని చేయగలదని, ఇటలీ విదేశాంగమంత్రి నిన్నరాత్రి చెప్పెను.

సోవియట్ రష్యా, యూరపియన్ రాజ్యాల విదేశాంగ మంత్రులకు అందజేసిన అధిక్షేపణ, ఒడంబడికపై నేరాలు పెట్టడానికి ... చేయుచున్న కార్యక్రమానికి ... అనుకూలించకపోయినప్పటికీ, యీ అధిక్షేపణను తిరస్కరించడమెలా అని అమెరికా విదేశాంగ ... చున్నారు.

అట్లాంటిక్ ఒడంబడిక ఐక్యరాజ్యసమితి ప్రణాళికను ... అని సోవియట్ రష్యా ఆక్షేపించుచున్నట్లు ... ఐక్యరాజ్యసమితి ... అట్లాంటిక్ ఒడం ...

ఉత్తరఅట్లాంటిక్ ఒడంబడికకు ఆసియా మద్దతు - బెవిన్ ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిల్ 1: బ్రిటిష్ విదేశాంగమంత్రి ఎర్నెస్టు బెవిన్ వాషింగ్టన్‌లో నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఉపన్యసించుచూ, బ్రిటన్‌కు భారతీయ ప్రజలలోనూ ఆసియా ఖండవాసులతోనూగల స్నేహసంబంధ బాంధవ్యములు ఉత్తర అట్లాంటిక్ రాజ్యములకు ఉపకరించగలవనీ, ప్రపంచమును నియంతృత్వపు బారినుండి రక్షించుటలో నవి పరస్పర మైత్రి సహాయ భూతములు కాగలదనీ, చెప్పెను. ప్రపంచపటము వంక వేలుతో చూపించి, యూరపునుండి ఇండియాకు ప్రాగ్దక్షిణ ఆసియాకు మధ్యప్రాచ్యముద్వారా ఉన్న దోవదగ్గరదనని చెప్పి, ఈమార్గం మన భావతోనూ మన సంస్కృతితోనూ సన్నిహిత పరిచయంఉన్న కోటానుకోట్ల ప్రజలవద్దకు దారితీయునని బెవిన్ అనెను. ఇండియాకు పాకిస్థానుకు స్వాతంత్ర్యం ఇవ్వడం వంటి మహత్కార్యం ఇంకొకటి బ్రిటన్ తన జీవితకాలంలో చేయలేదనీ, బ్రిటన్‌ద్వారా ఉత్తరఅట్లాంటిక్ రాజ్యములకు ఆసియాతో సంబంధం ఏర్పడిందనీ, అతడు అనెను. ఉత్తర అట్లాంటిక్ ఒడంబడిక మోస్తరుగా పసిఫిక్ ప్రాంత ఒడంబడికకూడా ఒకటికుదిర్చేదరా అని ప్రశ్నించగా అవిషయంగురించి చర్చించ డానికి బెవిన్ నిరాకరించెను. అయితే, ఒక్కొక్కఅడుగే వేసుకుంటూ ముందుకు పోవాలి అనిమాత్రం అతడు అనెను. ఉత్తర అట్లాంటిక్ ఒడంబడికమీద కాంగ్రెసు ఏమిచేస్తుందో ముందు చూడాలి అని బెవిను అన్నాడు.

పై తీవ్ర వాదోపవాదాలు జరుగుట తథ్యం అని తెలుస్తున్నది. అయితే అట్లాంటిక్ ఒడంబడిక విషయాన్ని విడిగా సమితి ఎజెండాలో రష్యా ప్రతిపాదిస్తుందా? అని సమితి అధికారవర్గం వారు సంశయిస్తున్నారు. ఏమైనా, రష్యా ప్రతినిధి తూర్పు యూరోపియన్ రాజ్యాల ప్రతినిధులు, యితరసమస్యలపై సమితి చర్చ జరిపే సందర్భంలో, అవకాశం కొరికినప్పుడల్లా, ఒడంబడికపై తీవ్రంగా దాడిచేయడం తప్పదు అని అనుకొంటున్నారు.

అరబ్ రాజ్యాల నిరాకరణ

(1వ పేజీ తరువాయి)

మునకు హాజరుకావలసిందని, క్రిందటి వారం, సమితి మధ్యవర్తిసంఘం అరబ్ రాజ్యాలకు ఆహ్వానంపంపింది. ఈ ఆహ్వానమునకు అరబ్ రాజ్యాలు పంపిన సమాధానము, మధ్యవర్తిసంఘ సభ్యులకు చాలా ఆశాభంగకరంగా ఉన్నదని, యిలాంటి ఆయినా రౌండ్ టేబిల్ సమావేశం జరుగుటకిది అదను కాదని ఐక్యరాజ్యసమితి వర్గములవారన్నారు.

అరబ్ రాజ్యాలతో విడివిడిగా సంధి సంప్రదింపులు సాగించుటచేతనే ప్రయోజనకరమని తలంచినప్పటికీ, యీ రౌండ్ టేబిల్ సమావేశమునకు ఇజ్రాయిల్ హాజరయ్యేదనినిగూడా యీ వర్గాలవారు అభిప్రాయపడుచున్నారు.

రౌండ్ టేబిల్ సమావేశ ప్రయత్న వైఫల్య కారణంగా 4 లక్షల అరబ్ కాందిశీక సమస్యా పరిశీలనను, మధ్యవర్తి సంఘం ప్రస్తుతానికి వాయిదావేసింది. అసలు అరబ్ కాందిశీకసమస్యను, సంధి సంప్రదింపులతో నిమిత్తం లేకుండా, విడిగా పరిష్కరించాలని, చాలా అరబ్ రాజ్యాలు అభిప్రాయ పడుతున్నవి. కాందిశీక సమస్యను, సంధి సంప్రదింపులతో జోడించితే, అది ఒక రాజకీయ సమస్యగా తయారవుతుంది గాని సత్వర పరిష్కారార్హమైన ఐక్యకమైన విషయంగా ఆలోచింప బడదని అరబ్ రాజ్యాల సంశయం.

సిరియాతో ఇజ్రాయిల్ సంధి సమాలోచనలు

టెల్ అవీవ్, ఏప్రిల్ 1: సిరియాతో ఇజ్రాయిల్ సంధి సంప్రదింపులు వచ్చే వారం ప్రారంభమౌతాయని ఇజ్రాయిల్ ఉద్యోగి ఒకడు నేటిరాత్రి తెలియజేశాడు. ఈ సంప్రదింపులు ఉత్తర పాలస్తీనాలో సెట్టుల్లా ప్రాంతంలో జరుగవచ్చు. ఇది రాల్ఫ్ బంచ్ స్వయంగా ప్రతినిధి హెన్రీ విజియల్ అధ్యక్షతన సాగవలెను.

యిజ్రాయిల్‌తో కుదుర్చుకొన్న సంధి ఒడంబడికలో రెండు షరతులు, ... నాటించుటలేదని, ఇజ్రాయిల్ విదేశాంగ శాఖా కార్యాలయ ... ఎయిటన్ ఆరోపించాడు. ... కొలువుసుండా ఇజ్రాయిల్‌పై ... పరిషత్తు ... విధించిన ... ఏటబడి ... చెయిలేదని, ఎయిటన్ అన్నాడు. ఈ రెండు షరతులను ... చెప్ప ... మాకూడా యీయన తెలియజేసాడు.

కాశ్మీరులో పాకిస్థాను పౌరుల దురాగతాలు

జమ్మూ, ఏప్రిలు 1: కాశ్మీరులో జమ్మూ ... సరిహద్దులను దాటి పారిపోవుచున్న పాకిస్థానులోని పౌరులు ప్రవేశించి లూటీలుచేసిరి. పశువులను కొంగిపోయిరి. దోపిడులుచేసిరి. కొంపలు తగలబెట్టిరి. ఇట్టివి తిరిగి జరుగకుండా బందోబస్తుచేయు విషయమై ఇండియా ప్రభుత్వము తరఫున జనరల్ తిమ్మయ్యగారును పాకిస్థాను తరఫున అబ్దుల్ పటేల్ గారును ఇష్టాగోష్టిగా జమ్మూలో కలిసికొని మాట్లాడిరి.

ఆజాదు కాశ్మీరుసేనలు రద్దుకావు

కరాచి, ఏప్రిలు 1: ఆజాదుకాశ్మీరు ప్రభుత్వమునకు ప్రెసిడెంటయిన సర్దారు మహమ్మదు ఇబ్రహీం గారు నేడిట్లు చెప్పిరని పాకిస్థాను రేడియో ప్రకటించెను.

ఆజాదు కాశ్మీరు సేనలు రద్దుచేయబడవు. అంతర్జాతీయ సమితి నియమించిన కాశ్మీరుకమిటీ ఆగస్టు 13 తేదీని చేసిన తీర్మానమునుబట్టి ఆజాదు కాశ్మీరు ప్రభుత్వమువారి సేనలను రద్దు చేయవలెనని కాశ్మీరుకమిటీ కోరుటలేదని గత సెప్టెంబరు 19 తేదీని కాశ్మీరుకమిటీ చైర్మను వ్రాసిన ఉత్తరంలో వివరింపబడెను. జనవాక్య నిర్ణయమును జరిపించెడి మధ్యవర్తి అధికారమును స్వీకరించిన పిమ్మట ఇండియా, పాకిస్థాను ప్రభుత్వములు యుద్ధవిరమణ పత్రము పైసంతకములు చేసిన పిమ్మట ఆజాదు ప్రభుత్వసేనలను ఏమి చేయవలెననే విషయమై కాశ్మీరు కమిటీ ఆలోచించును.

సూరత్ ప్రాంత దవానల హేతువు

ఎవరో కావలెనని చేసినపనే అని అధికారి ప్రకటన

సూరత్, ఏప్రిల్ 1: బరోడా, సూరత్ ప్రాంత అరణ్యాలలో ఇప్పటికి పక్షం రోజులనుంచీ చెలరేగుతున్న దవానలమునకు కారణం ఎవరో కావలెనని నిప్పు పెట్టుటచేతనేనని ప్రభుత్వఉన్నతోద్యోగి తెలుపుచున్నాడు. ఇప్పటివరకు ముగ్గురి అరెస్టు జరిగెనదనీ, పోలీసులు దర్యాప్తు చేయుచున్నారనీకూడ ఇతడనెను. ఈ అగ్నిప్రమాదం పలుచోట్ల ఒకేసారి ప్రారంభమైనదనీ, మూడుమైళ్లలోపు దూరంలోనే ఇది జరిగినదనీ, ఈ ప్రమాదం దవానలవ్యాప్తివలె లేనేలేదనీ ఇతడు చెప్పచున్నారు.

దీని హేతువునుగురించి వర్తమానం చెప్పినవారికి 5 వేల రూపాయలలో బహుమానం ఇస్తానని కాంగ్రెస్ జిల్లాకలెక్టర్ ప్రకటించాడు.

అగ్నిప్రమాద ప్రాంతంలో సాయుధ పోలీసులు పహరా తిరుగుచున్నారు. జిల్లా కలెక్టర్లు పోలీసుసూపర్నెంట్లు అడవీ ప్రాంత పరిశీలనానంతరం సమావేశమై నిర్ణయించారు. దవానలంవల్ల ఇప్పటికి 10 లక్షలనష్టం వాటిల్లినట్లు తెలుస్తున్నది. పరిస్థితి ఇప్పుడు అదుపులో వున్నదట.

ఇంపీరియల్ బ్యాంకువద్ద రు 10 వేలు దొంగతనం

మద్రాసు, ఏప్రిలు 2: ఇంపీరియల్ బ్యాంకులో నిన్న టిదినము 3 గంటలకు శాంతా చందులాలుచంద్ (లింగిచెట్టి వీధి) కంపెనీవారి ఏజంటు ఒక చెక్కుమార్చి నూరురూపాయలనోట్లుగా రూ 10 వేల మొత్తము తీసికొనెను. ఆ నోట్లను లెక్కించుచుండగా ప్రక్కను నిలుచుండిన ఒక మనిషి క్రింద నేలమీద ఒక నోటు పడియున్నదని చూపెనని ఆ కంపెనీ ఏజంటు చెప్పెను. అతడు ... తిరిగి క్రిందనేలమీదచూడగా అచట ఒక రూపాయినోటు పడియుండెను. కాని అనోటు ... తిరిగి తననోట్లకట్టపు చూడగా ఆ పదివేల రూపాయల నోట్లకట్ట అచటలేకుండా మాయమైనది. అతనిప్రక్కను నిలువబడి అతనిని హెచ్చరించియుండిన మనిషికూడ మాయమయ్యెను. పోలీసు దర్యాప్తు జరుగుచున్నది. ఇంకా ఆచూకీ చిక్కలేదు.

వృద్ధస్త్రీలకు విద్య

జిల్లా ప్రాంతాలలో మూడు కళాశాలల స్థాపన

చెన్నపట్నం, ఏప్రిల్ 1: రాష్ట్రంలో వృద్ధస్త్రీలకు విద్యగరుపుటకు జిల్లా ప్రాంతాలయందు మూడు కళాశాలలను స్థాపించవలెనని శ్రీమతి శ్రేయోభిలాషిగారు చేసిన సూచనను మదరాసు ప్రభుత్వమువారు అనుమతించినట్లు తెలియుచున్నది. ఈ మూడు కళాశాలలు ... యూరు, కడప, బళ్లారియందు స్థాపింపబడి, శ్రీమతి ... వాడించబడును.

ఇండోచైనా యుద్ధనేరస్థుల జాబితా

బావోదాయి పేరుగూడ ఉన్నదని వీట్‌మిన్హ్ రేడియో ప్రకటన

సైగాన్, ఏప్రిల్ 1: ఇండోచైనాలో హూచిమిన్హ్‌కు ప్రతికూలురైన వీట్నాం రాజకీయ నాయకులు 60 మందిని యుద్ధనేరస్థులుగా పరిగణిస్తూ వీట్‌మిన్హ్ ప్రజాన్యాయస్థానం ఒకజాబితా తయారు చేసిందనీ, ఇండోచైనాను ప్రాన్సుకు విక్రయించిన బావోదాయ్, పేరుగూడా యీ జాబితాలో ఉన్నదని, వీట్‌మిన్హ్ రేడియో ప్రకటించింది. చైనా కమ్యూనిస్టులు హూచిమిన్హ్‌తో కలసి పోరాడుతున్నమాట అబద్ధం అనికూడా ఈరేడియో చెప్పినది.

ఫ్రెంచి ప్రకటన

సైగాన్, ఏప్రిల్ 1: ఈవారం చైనా కమ్యూనిస్టు మూకలదాడికి గురియైనమోంకే (ఉత్తర టాంకింగ్) పట్టణంలో ప్రశాంతి నెలకొన్నదని, సైగాన్‌లోని ఫ్రెంచి సైనిక కార్యాలయం నేటి రాత్రి ప్రకటించింది.

సరిహద్దు దాటి దాడిచేయుటకు వచ్చిన చైనా కమ్యూనిస్టుల సంఖ్య 800 అని, వీరంతా, తమలో చచ్చిన వారిని 60 మందిని, 15 గాయపడ్డవారిని, ఒక బిజూకాను, నేనక వదలిపెట్టి హడావిడిగా తిరిగి చైనాలోకి పారిపోయినని, యీ ప్రకటనలో తెలియజేయబడింది.

అదనపు బలాలను సమీకరించుకొని వీట్‌మిన్హ్ సేనలు నాడులు ప్రారంభించినవని వాటిని తమ రక్షణస్థావరముల కు ఆవలగానే నిలువరించి ఉంచామని ఈ ప్రకటన చెప్పుచున్నది.

"కొత్తరకం విమానం వస్తే నేను ప్రయాణం చేస్తాను"

సర్దారు పటేలుకు ప్రస్తుత విమానయాన నిషేధం

రామదయాళు నగరు (ముజఫర్పూరు) ఏప్రిలు 2: ఇచట రామదయాళు నగరమందు తిరుగుచున్న బీహారురాష్ట్ర రాజకీయ మహాసభకు సర్దారు పటేలుగారు హాజరు కాజాలనందుకు చింతించుచు ఈ క్రిందరీతిగా సందేశమును పంపిరి.

సాధారణంగా నేలమీద ఉండేగాలి ఒత్తిడినే ఎత్తుగా ఎగిరెడి విమానంలో కూడా కల్పించుటకు తగిన వాయుపీడన సౌకర్యములుగల విమానములోతప్ప మరొక విమానములో నేను యీ దేశంలో ప్రయాణం చేయకూడదని నాకు సలహా యివ్వబడెను. అట్టి నూతన సౌకర్యవిమానం ఏప్రిలు నెలాఖరుకుగాని సిద్ధము కాదు. అందువల్ల యీ సభకు నేను రాజాలనందుకు చింతించుచున్నాను.

ప్రతి ధరతో గుడ్డల ధర హెచ్చింపబడినది

(స్వకీయ విలేఖరి)

ఢిల్లీ, ఏప్రెల్ 1: గత 1948 సం॥ డిసెంబరు మాసం మొదటివారంలో ఉన్నటువంటి ప్రతి ధరలనుబట్టే గత జనవరిమాసమందు మిల్లుగుడ్డల ధరలు నిర్ణయింపబడెను. కాని, ఇప్పుడు మార్చి మాసం మొదటివారములో ఉన్న ప్రతి ధరలనుబట్టి మిల్లుబట్టలకు ధరలు హెచ్చింపబడినవి. నేటినుండి యీ హెచ్చుధరలు వర్తించునని టెక్స్టైలు కమీషనరు ప్రకటించెను. నూలుధరకూడ హెచ్చినవి. మధ్యరకం, ముతకరకంలో కొన్ని తెరగతులు, సన్నరకం వీనికి నూటికి 3 వంతు నూలు మిల్లు వెలికరి ధరలు హెచ్చింపబడెను. కొన్ని ముతకరకాలకు మాత్రము నూటికి 4 వంతున రేటుహెచ్చింపబడెను. అతి సన్నపు మేలురకముల నూలునూటికి 5 వంతును హెచ్చింపబడెను. బట్టలపర హెచ్చింపుకంటె నూలు ధర హెచ్చింపు రవ్వంత ఎక్కువగా ఉన్నది. వనవసూలి ... ధరలలో మార్పు లేమిన్నీ లే... అవి యథాపూర్వముగానే యున్నవి. అవి టారిఫ్ బోర్డువారి సిఫార్సుల ప్రకారం 1949 జనవరిలో నిర్ణయింపబడిన విధముగా నేయున్నవి.

ప్రధాని నెహ్రూ

లక్నో, ఏప్రిల్ 2: భారత ప్రధాని నెహ్రూగారు వృక్షశాస్త్ర కళాశాలభవన శంకుస్థాపన జరిపుటకు ... వస్తున్నారు. యు. పి. కాంగ్రెస్ కమిటీ సభలో ఉపన్యసిస్తారు.

సమితి చైనా ప్రతినిధి వర్గనాయకుడు

హాంకాంగ్, ఏప్రిల్ 1: వాషింగ్టన్‌లో చైనా రాయబారిగా ఉన్న వెల్లింగ్టన్ కూ, ఐక్యరాజ్యసమితి చైనా వర్గ నాయకునిగా నియమింపబడెను.

జాతీయ వారంలో గాంధి నిధి వసూళ్లు

రాష్ట్రపతి డా॥ పట్టాభి ఉద్బోధ

ఢిల్లీ, ఏప్రిలు 1: "ఈ సంవత్సరము మనము జరుపవలసిన జాతీయవారమునందు మహాత్ముడు బోధించిన నిర్మాణ కార్యక్రమమును మనము చేయుటయేగాక, స్వర్గస్థుడైన ఆ మహాత్మునిగూర్చి స్మరింపవలసి యున్నాము. ఆయన మరణము మన శోక ఘోర విషాదమైన యెడల ఆయన సంస్మరణార్థము మనము చూపిన భక్తి సమున్నతము అత్యల్పముగా నున్నందుకు సిగ్గు చెందవలసి యున్నాము.

గాంధీమహాత్ముని గౌరవ సంస్మరణ నిధికి సమర్పింపవలసినదిగా రాజేంద్రప్రసాదుగారు అస్వస్థులై యుండియు అనేక పర్యాయములు ప్రజలను హెచ్చరించి జ్ఞాపకము చేయలేదా?" అని నేడు కాంగ్రెసు అధ్యక్షులైన డా॥ పట్టాభి సీతారామయ్యగారు జాతీయ వారమును జరుపవలసిన విధానమునుగూర్చి హెచ్చరించుచు ఒక ప్రకటన యిట్లు చేసిరి.

మరొకసారి జాతీయసావత్తు నడుము కట్టుకొని కార్యరంగమున ప్రవేశించవలసి యున్నది. ఈ పర్యాయము సమరమునకు కాదు. శాంతిస్థాపనకు నడుము కట్టుకొనవలెను. 1903 సంవత్సరములో మన దేశమందొక నూతన జాతీయాభిమానము ఉదయించెను. ఆ నాటినుండి మనము సాగించిన ఉద్యమమునే జాతీయవారము స్ఫురింపచేయుచున్నది.

ఆ ఉద్యమము హోంరూలు ఉద్యమ దినములలో డా॥ అనీబిసెంటు నాయకత్వమున ఏకరూపము దాల్చెను. గాంధీయుగారంభముతో 1920 సం॥లో జాతీయ చైతన్యమును ఆత్మపరిశీలనకు మన చిత్తశుద్ధికి, మనసంకల్ప దీక్షా పునరుత్తేజమునకు పవిత్ర ప్రస్తావముగా పరిణమించెను. ఆ 1920 సం॥ ఏప్రిలు మాసములోనే సహాయ నిరాకరణోద్యమము ప్రారంభమైనది. అదే 1947 సం॥ ఆగస్టు మాసములో సంకల్ప సిద్ధిని పొందెను. నేడు యీ 1949 సం॥ ఏప్రిలు మాసములో స్వతంత్ర భారతభూమిలో రెండవపర్యాయము యీ వార్షిక సప్తాహమును జరుపుచున్నాము.

చైనా శాంతి సంభాషణలు

చాలాకాలం పట్టవచ్చు

నాన్కింగు, ఏప్రిలు 1: కమ్యూనిస్టులతో సంప్రదించి చైనా అంతర్యుద్ధాన్ని అంతం చెయ్యడానికి బయలుదేరిన ఆరుగురు రాయబారులు పీపింగు చేరినట్లు వార్త వచ్చింది. గాని పీపింగునుంచి మరెట్టి వార్తలూ రాకపోలేదు. వీరివెంట విలేఖరులు వెళ్ళడానికి అనుమతి లభించలేదు.

ఈ సంభాషణలు చాలాకాలం సాగుతవని విమర్శకులు భావిస్తున్నారు. (పూర్వ వార్తలు వేరే ప్రకటింపబడినవి.)

అన్కింగువద్ద యుద్ధం

శాంతిసంభాషణలు ఆరంభమయేలోగా యాంగ్సీనదిపై ఉన్న అన్కింగు పట్టణాన్ని పట్టుకొని ప్రభుత్వంమీద దెబ్బ కొట్టాలనినదని అన్కింగును ముట్టడించిన ప్రబల కమ్యూనిస్టు బలాలకు ఉత్తరువు అందినట్లు ప్రభుత్వవర్గాలు ప్రకటించినవి. అన్కింగు రక్షణలను ఛేదించడానికి కమ్యూనిస్టులు చేసిన దాడులను ప్రభుత్వ సేనలు తీవ్రంగా నిరోధించినవి.

అన్కింగుకు ఉత్తరంగా యాంగ్సీనది దాటడానికి కమ్యూనిస్టులు ప్రయత్నిస్తుండగా 16 పడవలు సైనికులతో, సప్లయిలతో సహా ప్రభుత్వ సేనలు ముంచినట్లు వెలువడిన వార్తలు ధృవపడలేదు.

హాంకౌకు 160 మైళ్లు ఉత్తరంగా ఉన్న ఒక పట్టణాన్ని కమ్యూనిస్టులు పట్టుకొన్నట్లు ఒక ప్రకటన జరిగింది.

కమ్యూనిస్టులు దక్షిణోన్ముఖులై హాంకౌపైకి వస్తూనే ఉన్నారు. కాని శాంతికోరకు ప్రభుత్వ సైన్యాలు వెనుకకు తగ్గుతున్నవట.

యాంగ్సీకి ఉత్తరాన కమ్యూనిస్టులు ఆక్రమించి ఉన్న పట్టణాలను ప్రభుత్వ విమానాలు బాంబు చేసినట్లు చింకియాంగ నుండి వార్తలు వచ్చింది.

సమ్మేళనమునకు కొచిన్, తిరువాన్కూర్ సంస్థానాల అంగీకారం

సర్దార్ పటేల్‌తో ఉభయ సంస్థానాల ప్రతినిధివర్గముల సంప్రతింపులు

ఐక్యకేరళ స్థాపనకు ప్రాతిపదిక ఏర్పడినట్లు మలయాళ వర్గాల భావన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: తమ సంస్థానములు రెండును సమైక్యమగుటకు నిశ్చయించుకొన్నట్లు, తిరువాన్కూరు, కొచ్చిన్ ప్రభుత్వములు నేడు సంస్థానశాఖామంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు తెలియజేసెను.

తిరువాన్కూరు, కొచిన్ ప్రధాన మంత్రులు, వారివారి రాయబార వర్గములకు నాయకత్వము వహించి ఇవాళ సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను కలుసుకొనెను. సంస్థాన శాఖ సలహాదారు వి. పి. మీనన్ కూడా ఈ సమావేశమునకు హాజరైరి. ఈ సమావేశం ఒక అరగంట సేపు మాత్రం జరిగినది. ఈ సమ్మేళనా నిర్ణయం ఒక ఆయా సంస్థాన ప్రభుత్వాలు చేసినదే గాదనీ, ఆయా సంస్థానాల కాంగ్రెసు సంఘములు, కాంగ్రెస్ పార్లమెంటరీ పక్షములు కూడా ఆమోదించినట్లు తెలుస్తున్నది.

ఉభయ సంస్థానములు ఏకమగుటకు తీర్మానించుకొనుటవలన అందుకు సంబంధించిన యావత్తు కార్యక్రమం నిర్ణయించి అమలు జరుపవలసిన బాధ్యత ఇక సంస్థాన శాఖవారిదే నని ఉభయ ప్రతినిధివర్గములు అభిప్రాయ పడుచున్నవి. ఇందుకు సంబంధించి రెండు మూడు రోజుల్లో సంస్థానశాఖా ప్రతినిధులకు, సంస్థానముల ప్రతినిధులకూ సంప్రతింపులు ప్రారంభం కాగలవని తెలుస్తున్నది.

చెన్నరాజధానిలోని మలబారుజిల్లాతో సహా ఐక్యకేరళ రాష్ట్రనిర్మాణమునకు ఈ సంస్థానముల సమైక్యత ప్రాతిపదికచర్య యని ఈ ప్రతినిధివర్గములకు చెందినవారు అభిప్రాయ పడుచున్నారు.

తిరువాన్కూరులోని తమిళ ప్రాంతాన్ని చెన్నరాజధానిలో చేర్చివేయాలని కొందరు ఇక్కడ వాదిస్తున్నారు. ఈ విషయమై సంస్థానశాఖకు నివేదించుటకూడా ప్రయత్నములు జరుగుచున్నవి.

కొచిన్, తిరువాన్కూరులు కలసి 9 వేల చతురపుమైళ్ల విస్తీర్ణంగల రాష్ట్రంగా ఏర్పడును. జనాభా 80 లక్షలు. ఆదాయం 14 కోట్ల రూపాయలుండునని అంచనా వేయబడినది.

"చీకటిసంధి"

అట్లాంటిక్ ఒడంబడికపై రష్యా రచయిత వ్యాఖ్య

మాస్కో, ఏప్రియల్ 1: అట్లాంటిక్ ఒడంబడికను "చీకటిసంధి" అని వర్ణించుచూ ప్రముఖ సోవియట్ రచయిత ఎహ్రెన్‌బర్గ్ నేడు ఒక వ్యాసాన్ని "లైఫ్ అండ్ కల్చర్" అనే పత్రికలో ప్రకటించాడు. ఈ ఒడంబడికమీద 12 రాజ్యాలమంత్రులూ సోమవారంనాడు, వాషింగ్టన్‌లో సంతకాలు చేస్తారు.

ఎహ్రెన్‌బర్గ్ ఇలా వ్రాశాడు. "ప్రభుత్వాలు యేమిచేసినా ఈ 'చీకటిసంధి'ని యూరప్ ప్రజలెవ్వరూ అంగీకరించరు. శాసనసభల ఆమోదం ఒకయెత్తు, ప్రజామోదం మరియొకయెత్తు."

నెహ్రూతో గోర్డన్‌వాకర్ తుది సంభాషణలు

న్యూఢిల్లీ, ఏప్రిలు 1: బ్రిటిషు ప్రభుత్వ చారుడు పాట్రిక్ గోర్డన్ వాకర్ నేడు భారత ప్రధానితో మూడవసారీ ఆఖరుసారీ, సంభాషించాడు. ఆయన సర్దారు పటేలు, సర్ గిరిజా శంకర బాజపేయి గార్లను కూడా కలుసుకున్నాడు. రేపు ఆయన లండను తిరిగి పోతాడట.

విదేశాలనుంచి తిండి తెచ్చుకోటం సిగ్గుచేటు

అంబాలాలో రాజాజీ ప్రసంగం

అంబాలా, ఏప్రిల్ 1: "ఎక్కడ మీకు చేరడు నేలవుంటే అక్కడ, కొద్దిలో మనుష్యులకో పనికివచ్చే యేదో ఒక గ్రాసాన్ని ఉత్పత్తి చెయ్యండి; విదేశాల నుంచి తిండి తెచ్చుకోటం సిగ్గుచేటు." అని గవర్నర్ జనరల్ రాజగోపాలాచారిగారు, అంబాలాలోని స్థానిక సంస్థలిచ్చిన స్వాగతపత్రానికి సమాధానమిస్తూ తెలియజేశారు. ఆ స్వాగతపత్రంలో పేర్కొన్న తూర్పు పంజాబ్ పరిసరాలలోవున్న బంజర్లు కాందిశీకుల కిచ్చేనిమిత్తం రాష్ట్ర ప్రభుత్వానికి వప్పగించ చెయ్యాలనే సూచనను గురించి ప్రసంగిస్తూ, కేంద్ర కాందిశీక మంత్రిత్వం ఇప్పటికే, 6 లక్షల ఎకరాల భూమిని, కాందిశీకులకు ఇచ్చే నిమిత్తం రాష్ట్రప్రభుత్వానికి ఇచ్చిందన్నారు. బవేరీదాము పూర్తిఅయి, ఈ 6 లక్షల ఎకరాలూ తూర్పు పంజాబ్‌లోని ఇతర బంజర్లూ సాగుకు వస్తే, అక్కడ నిరాశ్రయులై యున్న సోదరు లందరికి స్థాయి చిక్కుతుంది అన్నారు. కాందిశీకులకోసం క్రొత్తగా నిర్మించిన పట్టణాలలో పరిశ్రమలు స్థాపించాలనే అభిలాష లున్నవారికి ప్రభుత్వం ఋణాలుకూడా యివ్వటానికి సిద్ధంగా వుంది.

స్థానిక సంస్థలు వృత్తి పన్నును 50 నుంచి 100 కి పెంచే అవకాశం ఇప్పించవలసిందని ఆపత్రంలో వున్న కోరికకు సమాధానంగా ఇలా అన్నారు.

"స్థానిక సంస్థల ఆర్థిక పరిస్థితిని గురించి పరిశీలించడానికి ప్రభుత్వం ఒక ఉపసంఘాన్ని నియమించింది. ఆ విషయం వారు చూస్తారు. అంబాలానుంచి కాశ్మీరుకు రహదారి కావాలనీ, తూర్పు పంజాబ్ రాజధాని విషయం ఆలోచించేటప్పుడు జాగ్రత్తగా విచారణ జరగాలనీ కూడా ఆ పత్రంలో వినతి చేశారు.

ఈ బహిరంగ సభకు పూర్వ పాకిస్థాన్ విమానశాఖ అధికారులు రాజాజీకి విందుచేశారు. తూర్పుపంజాబ్ గవర్నర్ వగైరా ఉన్నతోద్యోగులు కొందరు ఆ విందులో పాల్గొన్నారు.

హిందూస్మృతిసవరణ బిల్లుకు ముస్లింసభ్యుని ఆక్షేపణ

వ్యవధిలేకుండా ప్రతిపాదించినందుకు ఇతరుల విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: పార్లమెంటులో హిందూకోడుబిల్లును వాయిదావేయించుటకు తిరిగి నేడు ప్రయత్నములు జరిగినవి. తిరిగి యీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టుచున్న పద్ధతికి పండిట్ లక్ష్మీకాంత మైత్రా తీవ్రమైన ఆక్షేపణ తెల్పిరి.

"ఈ బిల్లు యీ వేళ హఠాత్తుగా పార్లమెంటులోకి ఉరికించారు. నిన్న సాయంత్రం వరకూ ఈ బిల్లు యీ వేళ చర్చకు వస్తుందో లేదో కూడా యెవ్వరికి తెలియదు. నిశ్చయానికి, ప్రభుత్వానికి ప్రస్తుతం ఇను మిక్కిలిగా కార్యక్రమం వున్నది గనుక ఈ బిల్లు ఈదఫా సమావేశములలో చర్చకు రాకపోవచ్చునని సభికులంతా అనుకున్నారు. ఈ విషయంమీద ప్రసంగించేవచ్చి, గోవిందమాలవ్యాగారు ఈ బిల్లు ఈ సమావేశాలలో రాదనే అభిప్రాయంతో తిరిగి వెళ్లిపోయారు. యీ పద్ధతిని ఈ బిల్లును ఈ వేళ ఇలా నూకించటం అది సక్రమమైన పద్ధతికాదు." మహావీర్ త్యాగిగారు కూడా అదే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

అధ్యక్షస్థానంలోవున్న, అనంతశయనం అయ్యంగారు కూడా అదే అభిప్రాయం వెలిబుచ్చారు. "హిందూకోడ్ బిల్లువంటి చర్చనీయాంశాన్ని, సరియైన వ్యవధిలేకుండా ఇలా తీసుకరావలసింది కాదు. రానున్నవారపు కార్యక్రమం తా ముందుగా శుక్రవారంనాటికే నిర్ణయింపబడటం ఆచారం. అందుకు భిన్నంగా ఇలా జరిగినందుకు విచారపడుతున్నాను. సరే జరిగిందేదో జరిగింది, ఉన్న అవకాశాన్ని సక్రమంగా వినియోగించాలని సభ్యులకు విజ్ఞప్తిచేస్తున్నాను. ఫిబ్రవరి 24 వ తేదీన, ఈ బిల్లుకు సవరణనిర్మాణాన్ని ప్రతిపాదించుచూ తాను ప్రారంభించిన వాదాన్ని తిరిగి కొనసాగింపవలసినదిగా నాజిరుద్దీన్ అహమ్మద్ గారిని ఆహ్వానిస్తున్నాను."

"హిందూకోడ్ బిల్లువంటి ప్రముఖ విషయం, "ఆఫ్‌ల్సుడే" అయిన ఏప్రియల్ ఒకటో తేదీన చర్చకు రావటం చిత్రంగావుంది" అని నాజిరుద్దీన్ చలోక్తి విసిరారు. ఈబిల్లులో ఏమూందోగాని ఇది శేషా ఏప్రియల్ 1 వ తేదీతో ముడిపెట్టుకుంటున్నది. నిరుడు సంవత్సరం ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపింది ఏప్రియల్ 9 వ తేదీ. తొమ్మిదో తేదీ ఒకటవ తేదీకి యెంతో దూరంలేదు. ఇల్లాంటి విషయంపైన చర్చలు నిరంతరాయంగా సాగాలి గాని, మధ్య మధ్య ఇలా తుంచివేస్తుంటే ఎవరెవరు ఎప్పుడెప్పుడు యేమేమి మాట్లాడి వున్నారో, సభికులు జ్ఞాపకం పెట్టుకోవటం దుస్తరం.

"1937 హిందూ వివాహిత స్త్రీలకు ఆస్తి హక్కులను కలుగజేస్తూ మొదట, ఒక బిల్లును కేంద్ర శాసనసభ అంగీకరించింది. ఆ చట్ట ప్రకారం కొడుకుతోపాటు తల్లికి కూడా ఆస్తిహక్కు కలిగింది. తరువాత 1938 లో సర్ నృపేంద్రనాథ సర్కారుగారు ఈ చట్టానికి ఒక సవరణ తెచ్చారు. తద్వారా, కొడుకుల, మనమల మునిమనుమల వితంతు భార్యలకు కూడ ఆస్తి హక్కు కలుగజేయ బడింది. కాని అక్క చెల్లెళ్ళ విషయం మాత్రం అలానే వుండిపోయింది. తరవాత రావు కమిటీ నివేదిక వచ్చింది. ఆ నివేదికలో గాని, 1937 చట్టంలోగాని కుమార్తెల విషయం ప్రసక్తిలేదు.

"ఇప్పుడు సెలెక్టు కమిటీ చేస్తున్న మొదటి తప్పేమిటంటే, మొత్తం ఈ విషయాలన్నిటినీ హిందూకోడ్ బిల్లు లో ఒక్కుమ్మడి గ్రుచ్చి యెత్తటం. హిందూ సర్మశాస్త్రం, ఏ విషయానికి ఆ విషయం వేర్వేరు శాసనాలుగా రావాలని రావు కమిటీ సలహా యిచ్చింది. ఇలా అమోమయంగా గ్రుచ్చియెత్తటం మూలంగా, ఇప్పుడు తెస్తున్న క్రొత్త సంస్కరణ కమిటీ సభ్యులకేమి అర్థంకాక గందరగోళంగా వుంది.

"పైగా సెలెక్టు కమిటీకి ఇచ్ఛయుండే, అధికారసంఘంవారు ముసాయిదా బిల్లులో కొన్ని మార్పులు చేశారు. ఇలా చేసే అధికారం వారికిలేదు. దీనిల్లనే జరిగిందంటే పూర్తిగా తయారైన బిల్లు నే సెలెక్టు కమిటీకు పంపారనే అభిప్రాయం సభికులకు కలిగి వారి సూచనలపట్ల యెవరూ తగిన శ్రద్ధ వహించలేదు."

"సెలెక్టు కమిటీ సభ్యులకు, అసలు, వాస్తవిక బిల్లులోని అంశాలే తెలియ వన్నట్లు ఈ వారం చాలా నింద్యాగర్భితంగా వుందని, గుర్నాం భాయ్, కృష్ణస్వామి భారతి అంబేడ్కర్ లు నాజిర్దీన్‌గారివాదాన్ని అధిక్షేపించారు.

పార్లమెంటు అధ్యక్షులు మవ్లంకర్, అందుకుని, నాజిరుద్దీన్‌గారు బిల్లు ముసాయిదా తిరిగి సభ్యులకు అందజేయాలనే తమ వాదాన్ని బలపరచుకుంటున్నారు గాని ఇందులో సెలెక్టు కమిటీ సభ్యులను అల్లరిపెట్టే అభిప్రాయమేమీ కనుపించడం లేదని చెప్పారు.

తిరిగి ప్రసంగించుచూ నాజిరుద్దీన్. "మాతృకలో లేని ముఖ్యమైన విషయాలను యెత్తుకొని అధికార సంఘంవారు వారి యిష్టం వచ్చిన రీతిని కొన్ని విస్పష్టనిర్వచనాలు చొప్పించారు. ఇందువల్ల చాల పెద్ద తేడాలు ఏర్పడేట్లు కనుపిస్తున్నయ్.

"మాతృకలో 1872 ప్రత్యేక వివాహ చట్టానికి పూర్వమున్న అనుయాయక వివాహ సాంప్రదాయాన్ని మాత్రమే తొలగించటానికి ప్రయత్నముంది. కాని అధికారసంఘంవారు, హిందూ న్యాయ శాస్త్రానికి సంబంధించిన అన్ని వ్యాఖ్యాన గ్రంథాలను అశాస్త్రీయమైన వాటినిగా కొట్టివేయాలని చూస్తున్నారు. అధికార సంఘంవారుచేసిన పెద్దమార్పులలో ఇది మరియొకటి. ప్రవర, గోత్రం, స్త్రీధనం, ఇత్యాదివిషయాలకు సంబంధించిన మార్పులు ఇంకా యెన్నో చేశారు.

"ఈ పరిస్థితిలో ఈ బిల్లును ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోటానికి తిరిగి ప్రకటించటమో, లేక సెలెక్టుకమిటీవారికి తిరిగి పంపటమో జరగాలి.

"మొత్తం అన్ని అంశాలలోటే అంగీకరించగల సభ్యుడు ఒక్కడైనా వుండారని నేను అనుకోను. ప్రత్యేక ప్రత్యేకంగా ఆయా విషయాలకు తగినవిగా సవాలుచేస్తే బాగుంటుంది."

సభ రేపటికి వాయిదాపడింది.

కాశ్మీర్ యుద్ధవిరమణ విషయమై భారత-పాకిస్థాన్ ఒడంబడిక

త్వరలో కుదురునని సమితి ఉపసంఘ నమ్మకం

న్యూఢిల్లీ, ఏప్రెల్ 1: యుద్ధ విరమణ ఒప్పందమునకు సంబంధించి జరుగుతూ ఉన్న సంప్రతింపులలో ప్రతిష్టంభన మేర్పడినదని, పరిస్థితులు మరీ విషమించినవని ఇటీవల ప్రచారమైన వార్తలను ఖండిస్తూ ఐక్యరాజ్య సమితి కాశ్మీరు కమిషనువారు నేడొక ప్రకటన చేశారు.

ఉభయ ప్రభుత్వాలతోనూ సంప్రతింపులు సాగుతూనే ఉన్నవి. యుద్ధ విరమణ ఒడంబడిక ఉపసంఘం, కమిషను సైనిక సలహాదారు మారిస్ డెల్వాయ్ పాకిస్తాన్, భారత ప్రభుత్వ సూచనలను పరిశీలించుతూ ఉన్నారు. ఇంతవరకూ సాగిన సంప్రతింపుల ధోరణిని బట్టి రాజీ ఒడంబడిక, కుదర గలదనే కాశ్మీరు కమిషను విశ్వసిస్తున్నట్లు నేటి ప్రకటన తెలుపుచున్నది.

భారత ప్రభుత్వ ప్రతిపాదనలను సమితి ఉపసంఘం రాబు వచ్చేవారం పాకిస్తాన్ అధికారులను రావల్పిండిలో కలుసుకొన్నప్పుడు వారితో చర్చిస్తారని తెలుస్తున్నది. సమితి ఉపసంఘానికి సన్నిహితులుగా ఉన్నవారివల్లరా ఇండియా, పాకిస్తానులకు యుద్ధవిరమణ ఒడంబడిక త్వరలోనే కుదర గలదని తెలుస్తున్నది.

బొంబాయి మంత్రివర్గం

బొంబాయి, ఏప్రెల్ 1: బొంబాయి రాష్ట్రంలో కొల్హాపూరు సంస్థానం చేరినందునా బరోడా సంస్థానం చేర నున్నందునా, ప్రస్తుత మంత్రివర్గ సంఖ్యను హెచ్చు చేయవలసిన అవసరం ఏర్పడింది. ప్రస్తుతం బొంబాయి మంత్రివర్గంలో 10 మంది మాత్రమే ఉన్నారు. మంత్రి వర్గం విస్తృతం చేయబడిన తరువాత 12 మంది సుంటారని తెలుస్తున్నది.

విజయలక్ష్మి, రష్యా వీడ్కోలు

మాస్కో, ఏప్రిలు 1: మాస్కోలో మొట్టమొదటి భారతరాయబారి, వాషింగ్టనులో భావిరాయబారి అయిన శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ నిన్న సాయంకాలం ఇక్కడనుండి స్టాక్‌హోం మీదుగా ఇండియాకు ప్రయాణమై వెళ్ళింది. ఆమె వెంట రాయబారి కార్యదర్శి టి. ఎన్. కౌల్ కూడా ఇండియాకు బయలుదేరాడు.

ఆ మెస్టేషనులో రాయబారి కేంద్రాన్ని నిర్వహించే రామేశ్వరదయాల్, ఆయన భార్య, ఇటీవల విదేశాంగ మంత్రిగా నియమింపబడిన చైనా రాయబారి డా. ఫ్వాపింగ్ చుంగ్, అమెరికను, ఆస్ట్రేలియను, న్యూజీలాండు, స్వీడను, ఇటలీ, బ్రిటను, కెనడా ప్రతినిధులూ ఆమెను సాగనంపారు.

"తెల్లపట్టీ" నాయకునితో బర్మా ప్రధానమంత్రి రాజీ సంప్రతింపులు

మాండలేరంగంలో ప్రభుత్వసేనల విజయం

రంగూను, ఏప్రిల్ 1: బర్మా ప్రభుత్వము లోగడ సూచించి పడుతూ చేసిన ప్రతిపాదనలకు గత రాత్రి గడువు ముగిసిపోయేలోపు వరకూ తిరుగుబాటు దారులు ఎవ్వరూ సమాధానము ఇవ్వలేదు. బర్మా ప్రధానమంత్రి థాకిన్‌నూ మేమ్యో కచిన్ రాజధాని నుండి ఇక్కడికి తిరిగి వచ్చారు. వీరు త్వరలోనే "తెల్లపట్టీ" దళనాయకునితో సంప్రతింపులు ప్రారంభించెదరని తెలుస్తున్నది.

ప్రోమ్‌లో ఏర్పడిన ప్రతి సర్కారుకు లోగడ బర్మా శాసనసభ సభ్యుడుగా ఉన్నచో కినీజా అధిపతిగా ఉన్నట్లు, అధికార రీత్యా నేడు తెలిసినది. బొక్కసంలో డబ్బు లేదని ఈయన తమ ఆక్రమణప్రాంతంలోనిసివిల్ ఉద్యోగులందర్నీ బర్తరఫు చేసినట్లు తెలుస్తున్నది.

మాండలే రంగంలో మెమియోకు అయిదు మైళ్ళ దూరంలోఉన్న ఒక కరెన్‌స్థావరాన్ని బర్మా ప్రభుత్వసేనలు తిరిగి ఆక్రమించినవి. మాండలేకు దక్షిణంగా 100 మైళ్ల దూరంలోఉన్న థాజీ అనే కరెన్ స్థావరంపై బర్మాప్రభుత్వ విమానాలు దారుణంగా దాడిచేసినవి.

క్రిందటిరాత్రి పశ్చిమరంగూను ప్రాంతంలోని ఒక పోలీసుస్టేషన్‌పై ఎవరో కొందరు చేబాంబులు విసిరి పారిపోయినారు. క్రిందటిరాత్రే బర్మా అయిల్ కంపెనీ సిబ్బందికి చెందిన జీతముల మొత్తం 51000 రూపాయలను పట్టుకొస్తున్న లాంచిపై సాయుధ మూకలు దాడిచేసి, ఖజానా అధికార్నుంచి ఆ సైకం తీసుకొని పారిపోయినారు.

ప్రధాని థాకిన్‌నూ ప్రకటన

రంగూన్, ఏప్రిల్ 1: మాండలేనగర పునరాక్రమణకు ప్రభుత్వసేనలు సాగించే దండయాత్రను రహస్యతంత్రాంగంద్వారా భగ్నంచేయడానికి ఉత్తర బర్మాలో ఒక రాజకీయవర్గం అతి పకడ్‌బందిగా తయారు చేసిన పెద్దకుట్రను ప్రభుత్వం సకాలంలో కనిపెట్టగలిగిందని బర్మా ప్రధాని థాకిన్ నూ ప్రకటిస్తున్నాడు. తిరుగుబాటు దారులు మాండలేను మార్చి 13వ వరకు పట్టుకున్నారు. ప్రభుత్వసేనల దండయాత్రను [illegible] ఆటంకపరచి అది సాగనియ్యకుండా చేయడమే ఈ కుట్ర ఆంతర్యమని రంగూన్ రేడియో ద్వారా తెలియజేస్తున్నాడు. బర్మా ప్రాచీన రాజధాని, ప్రధాన బౌద్ధనిలయ కేంద్రం అయిన మాండలే పునరాక్రమణకు, ప్రభుత్వసేనల దండయాత్ర సన్నాహాలు పటిష్ఠమైనవని ప్రధాని విశదపరిచారు.

ఉత్తర బర్మాలోని సగాయింగ్, మోనివా, ష్వేబూ, కథా పట్టణాలను తమ ఆధీనంలోనే వుంచుకోడానికి పైన చెప్పిన రాజకీయవర్గం పథకం వేసిందట. తిరుగుబాటుదారులు దండయాత్ర సాగించబోతున్నారని వార్త వినగానే కథాపట్నంలో ప్రభుత్వోద్యోగులు పలాయనమైనారనీ, ఈ ఉద్యోగులను అనుమానంపై అరెస్టు చేయడం జరిగిందనీ ప్రధాని రేడియో ప్రకటనలో అన్నారు. దురదృష్టవశాత్తు చాలా మంది ప్రభుత్వోద్యోగులు తమ బాధ్యతలను అవలీలగా వదలివేసి పిరికిపందలవలె పారిపోయినారు" అని ప్రధాని ముగించాడు.

ప్రభుత్వ సాధారణ ఆర్థిక పద్దునుండి రైల్వే ద్రవ్యమును వేరుచేసే యత్నం

మార్పును సాకల్యంగా విచారించి సూచనచేయడానికి ప్రత్యేక ఉపసంఘం

న్యూఢిల్లీ, ఏప్రియల్ 1: రైల్వే ఖజానాను విడదీయుటకుగాను 1924 లో యేర్పాటు చేయబడిన ఉపసంఘము వారు నిర్వహించిన కార్యక్రమమును తిరిగి పరిశీలించుటకు ఒక ప్రత్యేక సంఘమును నియమింపవలెనని కోరుచూ, రైల్వేశాఖా మంత్రి గోపాలస్వామి అయ్యంగారు, పార్లమెంటులో నేడు ఒక ప్రతిపాదన చేశారు. అల్పంగా చర్చలు జరిగిన పిమ్మట సభవారు ఇందుకు అంగీకరించుచూ తీర్మానించారు.

ఈ కమిటీలో 9 గురు సభ్యులుంటారు. వారు రైల్వేల రిజర్వు, రిజర్వు నిధుల నిర్వహణ, అభివృద్ధినిధులు, వగైరా ఇంకా అనేక విషయాలు పరిశీలించుతారు. వారి నివేదిక డిసెంబర్ 31 వ తేదీకి ప్రకటింపబడుతుంది.

పశ్చిమ యూరప్ నౌకాదళాలకు శిక్షణ

లండన్, ఏప్రిల్ 1: అత్యవసర కార్యక్రమమునందు ఏకదళముగా పనిచేయుటకు అవసరమైన శిక్షణను పొందే నిమిత్తం బ్రిటన్, ఫ్రాన్సు, హాలెండ్, బెల్జియం నౌకాదళములు జూన్ 30 నుండి జులై 8 వరకూ నౌకా ప్రదర్శనలలో పాల్గొనునని తెలియుచున్నది.

మయూర్‌భంజ్ రైల్వే

న్యూఢిల్లీ, ఏప్రియల్ 1: మయూర్‌భంజ్ రైల్వేను, 1950 సం॥ ఏప్రియల్ 1 వ తేదీని కొనివెయ్యటానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది. మయూర్‌భంజ్ రైల్వే కంపెనీ అధికారులకు ప్రభుత్వం నోటీసులు జారీచేసింది.

కరాచీలో లార్డు లిస్టావెల్

కరాచీ, ఏప్రిలు 1: ఆస్ట్రేలియా నుండి లండనుకు తిరిగి పోతూ ఇక్కడ కొద్ది గంటలు ఆగిన లార్డు లిస్టోవెల్ (బ్రిటిషు వలసల మంత్రి) పత్రికా విలేఖరులతో, మలయాలో కమ్యూనిస్టు మూకావాళ్లను అణచడానికి ఎన్ని ప్రయత్నాలూ సాగిస్తామనీ, మలయాలో కమ్యూనిస్టులకు ఆయుధాలు అందటం లేదనీ, అక్కడి పరిస్థితి క్రమంగా బాగుపడుతున్నదనీ, బర్మాలో అరాజక పరిస్థితిని గురించి కామన్వెల్తు రాజ్యాలన్నీ సంతాపం చెందినవనీ చెప్పారు.

ఇండియా పాకిస్థానుల పరిపాలనా దక్షత

ఏంథొనీ ఈడెన్ ప్రశంస

లండను, మార్చి 30: అతిక్లిష్టమైన పరిపాలనా సమస్యలను ఇండియా పాకిస్థాన్ లెదుర్కొనే విధానమును బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ ఉపనాయకుడు ఏంథొనీ ఈడెన్ నేటిరాత్రి ఇక్కడ ప్రశంసించెను.

కామన్వెల్తు దేశములగు కెనడా, న్యూజీలెండు, ఆస్ట్రేలియా, ఇండియా, పాకిస్థాన్‌లోను, మలయాలోను 2 నెలలపాటు పర్యటించి నేడేవచ్చిన ఏంథొని ఈడెను భారత విభజన వలన కలిగినట్టి క్లిష్ట పరిస్థితులను గూర్చి చెప్పుచు ఈ ఉపఖండంలో ఇదివరకు ఏకమైవున్న రైల్వే విధానము ఇప్పుడు రెండుగా చీలిపోయినది. అట్లే సైన్యముకూడ. సివిల్ పరిపాలన కూడ మార్పుపద్ధతిపై పునర్నిర్మింపబడవలసి వచ్చినది. కాని ఈ సమస్యలను ఉభయ ప్రభుత్వములు చాల సామర్థ్యముతో ఎదుర్కొను చున్నవి.

బ్రిటన్ ఇండియాకు ఏమి ఇచ్చివెళ్ళినది అనే ప్రశ్న వచ్చినచో, పార్లమెంటరీ విధానము, న్యాయ నిర్వహణ విధానము అని నిర్విష్య చరిత్ర కారులు నిర్ధారణగా చెప్పగలరు. భారతశాసనసభలో ఉపన్యసింప వలసినదని సభ్యులు నన్ను కోరిరి. భారత పార్లమెంటరీ విధానము బ్రిటనును ఎంతఅనుసరించు చున్నదో చూచి నేను చకితుడనైతిని" అని వివరించెను.

ఇజ్రాయిలు మిలిటరీ వాహనంపై అరబ్బుల దొంగదెబ్బ

టెలవివ్, ఏప్రిలు 1: దక్షిణ పాలస్తీనాలో హీబ్రానుకు 15 మైళ్ళు పశ్చిమాన ఒక ఇజ్రాయిలు మిలిటరీ కారు మీద గత రాత్రి అరబ్బులు చాటుమాటు నుండి ఎబ్బతికారనీ, ఇజ్రాయిలీలు "కొందరు" చబ్బతిన్నారనీ అధికారరీత్యా నేడు ప్రకటించ బడింది. ఈ సంఘటన ఇజ్రాయిలు పరిహద్దులోనే జరిగింది. హీబ్రానుకు ట్రాన్సుజోర్డాను అరబ్బు సైనికు లాక్రమించి ఉన్నారు.

ఈ విషయాన్ని గురించి ఇజ్రాయిలు వారు ఐక్యరాజ్య సమితికి ఫిర్యాదు చేశారట. ఈ సంఘటన జరిగిన ప్రాంతంలో పహరా హెచ్చించ బడింది. దీని మూలంగా ఇజ్రాయిల్, ట్రాన్సుజోర్డాను సంధి సంప్రతింపులకు భంగం కలగదట.

నాగపూరులో సినిమా హాల్సు మూసివేత

వినోదంపన్ను పెంచినందుకు నిరసన

నాగపూర్, ఏప్రిల్ 1: సి. పి. ప్రభుత్వం వినోదపు పన్నును హెచ్చించినందుకు నిరసనగా నాగపూర్‌లోని సినిమా హాలులన్నియు నేడు మూసి వేయ బడినవి. ఇవి వారంరోజులవరకు అనగా 7 తారీఖు వరకు కొనసాగించబడును. గత మంగళవారంనాడు సినిమాహాల్సు యజమానులు డిస్ట్రిబ్యూటర్లు యిక్కడ ఒక సమావేశం జరిపి, ఏప్రిల్ 1 నుండి 7 వరకు రాష్ట్రంలో గల సినిమాహాల్సు అన్నీ మూసి వేయవలసిందిగా తీర్మానం చేసిరి. ప్రభుత్వం 2 అణాల వరకు టిక్కెట్టుమీద పూర్తిగా పన్ను తీసి వేసి, 8 అణాల, 4 అణాల టిక్కెట్లమీద ఒక అణా పన్ను వేసినది.

శ్రీ కుమారస్వామిరాజా గారికి అభినందనలు

కేంద్రభూమితనఖా బ్యాంకు డైరెక్టర్ల విందు

చెన్నపట్నం, ఏప్రిల్ 2:— రాష్ట్ర ప్రధానిగా ఎన్నికైన శ్రీ కుమారస్వామి రాజాగారిని అభినందించుటకు చెన్నరాష్ట్ర కేంద్రభూమి తనఖా బ్యాంకు డైరెక్టర్లు నిన్నసాయంత్రం అల్పాహార విందుచేసిరి.

మంత్రులు కళ్లావెంకట్రావు, మాధవమీనన్, ఎ. బి. షెట్టి, కూర్మయ్య, అవినాశిలింగంచెట్టి, ప్రధాన న్యాయమూర్తి రాజమన్నారు, న్యాయమూర్తులు ప్రమాటి సత్యనారాయణ, సుబ్బారావు ప్రభృతి ప్రముఖులు పలువురు హాజరైరి.

డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడు శ్రీ గోపాలరాజు వెంకటరత్నం, కుమారస్వామిరాజాగారు భూమి తనఖా బ్యాంకుకు, రాష్ట్ర సహకారోద్యమానికి, వివిధ సహకార సంస్థలకు చేసిన సేవను ఉగ్గడిస్తూ, ప్రధానిగా ఎన్నికైనందుకు మిక్కిలి సత్కరించే అవకాశం తమకు లభించినందుకు సంతోషమును వ్యక్తపరచినారు. కుమారస్వామి రాజా గారు ప్రధానిగా ఉండగా సహకారసంస్థలకు విశేష ప్రోత్సాహం లభించగలదని ఆశిస్తున్నామనిరి.

శ్రీ కుమారస్వామి రాజా గారు సమాధాన మిచ్చుచు ప్రభుత్వ విధానం గురించి తాము ప్రస్తుతంలో ఏమీ చెప్పలేమని, తరువాత లభించు అవకాశాలను వినియోగించుకొని ఆ సందర్భంలో తమ వైఖరిని వివరించగలమని చెప్పి భూమి తనఖా బ్యాంకువారి అభినందనలకు కృతజ్ఞత తెలిపిరి.

వి. ఎ. మునిస్వామి పిళ్లెగారు వచ్చినవారికి, శ్రీకుమారస్వామిరాజా గారికి వందన సమర్పించుటతో కార్యక్రమంముగిసెను.

ప్యారీ కంపెనీ పనివారి దావా

చెన్నపట్నం, ఏప్రిల్ 1. ప్యారీ అండ్ కో లో పనివారికి ప్రతిరోజు వాడుకగానుండే 6½ గంటలసేపు పని వేళకంటే ఎక్కువకాలం పనివారు పనిచేయునప్పుడు వారికి ఆ ఎక్కువకాలానికి వేతనము లివ్వవలెననియు, ఆచారముగా యిచ్చే 14 రోజుల కాషుఅల్ సెలవు శ్రావణ పూర్ణిమకే సెలవు కంపెనీవారు యివ్వవలసినదని పనివారి తరఫున మదరాసు కమర్షియల్ ఎంప్లాయీస్ సంఘమువారు ప్యారీకంపెనీ మీద వర్తింపజేసే ఉత్తరువుకై హైకోర్టులో ఒక దరఖాస్తును దాఖలుచేసిరి. ప్రధాన న్యా॥ రాజమన్నార్, న్యా॥ బాలకృష్ణయ్యర్ గార్లు దరఖాస్తును విచారణ చేసి యీవిధముగా తీర్పునొసగిరి. కాషుఅల్ సెలవురోజులు మదరాసు అంగళ్ల పనివారి చట్టముక్రింద 12 రోజులు మాత్రము నిర్ధారణ చేసియున్ననూ యింతకుపూర్వం నుండి ఆచారముగా కంపెనీ యిచ్చుచుండిన కాషుఅల్ సెలవు రోజుల సంఖ్యను తగ్గింపరాదు. ఆచట్టముక్రింద పనివేళలు రోజుకు 8 గం. లేక వారానికి 48 గం. సేపు నిర్ణయమైననూ ప్యారీకంపెనీలో యింత కాలం వరకు వాడుకగా రోజుకు 6½ గం. సేపు మాత్రమే అయియున్నది. గాన యీ కంపెనీ పనివారు 6½ గంటలసేపు కంటే ఎక్కువకాలం పనిచేస్తే అట్టివారికి ఎక్కువ వేతనము యివ్వవలసినదే. శాసనంలో నిర్ణయమై యుండే 8 గం. పనివేళ కంటే ఎక్కువ సేపు పనిచేసిన తప్ప ఎక్కువ వేతనమునకు పనివారు అర్హులుకారని కార్మిక కమీషనరు చేసిన ఉత్తరువును రద్దుచేయుచున్నాము.

తిరుపతి కొండకు మదరాసునుండి బస్సులు

మదరాసు ప్రభుత్వం బస్సుశాఖవారు ఏప్రిలు 2 వ తేదీనుండి ప్రతిశనివారం మదరాసునుండి తిరుపతికి కాళహస్తి మీదుగ బస్సుసర్వీసు ఏర్పాటు చేసిరి. మధ్యాహ్నం 2 గంటలకు లా కాలేజి వద్ద బయలుదేరి, ఆదివారం రాత్రి 7 గం. లకు తిరిగి వచ్చును. చార్జి రూ 8-8-0 కొండపై దేవస్థానం బస్సు చార్జీతోసహా. పోదలచినవారు ముందుగా రిజర్వుకొరకు బాడీగార్డు వైస్రాయ్ ట్రాన్సుపోర్టు ఆఫీసుకి దరఖాస్తు చేయవచ్చు.

అ. భా. నిమ్నజాతుల సంఘ వార్షిక సమావేశము

మదరాసు, ఏప్రిల్ [illegible] అఖిల భారత నిమ్నజాతుల లీగు వార్షిక సమావేశము ఈ [illegible] గ్వాలియరులో జరుగను [illegible] నిమ్నజాతుల లీగు కార్యదర్శి [illegible] ఏప్రిలు 3వ తేదీన [illegible] సమావేశమును చూస్తారు. [illegible] మదరాసు ప్రభుత్వ [illegible] మంత్రి శ్రీ వేముల [illegible] 2వ తేదీ ఉదయం [illegible]

ఆంధ్ర పేపర్‌మిల్లు

నివారి వేతనములగూర్చి దావా: హైకోర్టు తీర్పు

చెన్నపట్నం, ఏప్రిల్ 1: ఆర్బిట్రేషనులోనున్న ఆంధ్ర పేపర్ మిల్లు సంస్థ నిరుకజరిగిన లాకౌట్ కాలమునకు వేతనము లివ్వవలెననియు యీ బాకీని కంపెనీ యితరబాకీలకంటె ముందుగా ప్రాధాన్యమిచ్చి తీర్చవలెననియు 664 మంది పనివారితరఫున గావించబడిన దరఖాస్తును లిక్విడేటరు నిరాకరించెను. ఆ లిక్విడేటరుల ఉత్తరువు నవుసరించితముకు న్యాయంచేయవలెనని పనివారి తరఫున హైకోర్టులో దాఖలుచేయబడిన దావాను న్యా॥ పంచాపకేశశాస్త్రిగారు విచారణచేసి మిల్లుయొక్క యితరబాకీలకంటె పనివారి వేతనములను సంబంధించిన బాకీకి ప్రాధాన్యమిచ్చి తీర్చవలెననియు, పనివారి బాకీలను లెక్కలప్రకారం మిల్లువిచ్చు కంపెనీ చెల్లించవలెననియు ఉత్తరువుచేసిరి.

ఆంధ్ర హరిజన సంఘం

కొండితోపులో ఆంధ్ర హరిజన సంఘం ఉగాది ఉత్సవం ఎం. రాధాకృష్ణ పిళ్ళెగారి అధ్యక్షతను అతి వైభవంగా జరిపిరి. నముక్తివాయ భారతి, కె. వెంబాయిను శ్రీ నారాయణమూర్తి మున్నగువారు హరిజనోద్ధారణగూర్చి ఉపన్యసించిరి. హరిజనుల యిండ్ల యిబ్బంది తీర్చుటకు కాయశక్తుల పనిచేయుదునని రాధాకృష్ణ పిళ్ళెగారు తెలిపిరి.

వేలమ్మాళ్ హత్యాకేసు: ఉరిశిక్ష నిలుపుదల

మద్రాసు, మార్చి 31: వేలమ్మాళ్ హత్యకేసులో ముద్దాయి అయిన మోహన్ జయంత్ అనే కాశీవిశ్వనాథన్ ఉరిశిక్షను గవర్నర్ జనరల్ ఉత్తరువులు చేసే వరకు నిలుపు చేయవలసినదని మద్రాసు ప్రభుత్వం ఉత్తరువులను జారీచేసింది. ముద్దాయి తరఫున ముద్దాయి న్యాయవాదులు, ఎస్. కృష్ణమూర్తి, శ్రీమతి వి. ఎ. అజరయ్యగారలు గవర్నర్ జనరల్‌కు విన్నపాన్ని పంపారు.

గత డిసెంబరు మాసంలో ఈ న్యాయవాదులు ముద్దాయికి దయచూపవలసినదని కోరుతూ మద్రాసు గవర్నరుకు విన్నపాన్ని పంపించారు. వారి విన్నపాన్ని ప్రభుత్వం నిరాకరించింది.

గత జనవరిమాసంలో అప్పటి పోలీసు ఆఫీసరుగానున్న టి. ముత్తుస్వామి పిళ్ళెగారి భార్య, వేలమ్మాళ్‌ను హత్యచేసిన నేరం మోహన్‌జయంత్ అనే కాశీ విశ్వనాథన్‌పై మోపబడింది. న్యాయాధిపతి, పి. రాజగోపాలన్‌గారు ముద్దాయి నేరస్థుడని తీర్మానిస్తూ, మరణశిక్షను విధించారు.

మద్రాసులో లా పరీక్షలు

మద్రాసు, ఏప్రిలు 1: మద్రాసు విశ్వవిద్యాలయం అక్టింగు రిజిస్ట్రారు ఈ విధంగా ప్రకటిస్తున్నారు:

"మొదటి సంవత్సరం లా (ఎఫ్. ఎల్) పరీక్షలు, ముందు ప్రకటించినట్లు మద్రాసు మరీనా, ఎగ్జామినేషను హాలులో కాక, మద్రాసు, సంగంబాకమ్, లొయోలా కాలేజీలో జరుగుతవి. బి.ఎల్. పరీక్షలు మాత్రము మద్రాసు, చెపాకు లోని సెనేటు భవనంలో జరుగుతవి."

రివెన్యూ కార్యదర్శి మార్పు

రివెన్యూ కార్యదర్శి జి. వెంకటేశ్వరనుగారు 4 నెలలు సెలవుపై వెళ్ళన్నారు. వారిస్థానే ఎం. వి. సుబ్రహ్మణ్యం, విద్యాశాఖ కార్యదర్శిగ నియమింపబడిరి.

జనాబు మహమ్మదు ఖలీలు సాహేబుగారు, బంగనపల్లి జిల్లా మునసబుగ నియమింపబడిరి.

రైలు టిక్కెట్టు

ఎం. ఎస్. ఎం. రైల్వే కంపెనీవారు 2 వ తరగతి టిక్కెట్లు ప్రయాణం చేయుటకు 10 రోజులు ముందునుండి విక్రయించుటకు ఏర్పాటుచేసిరి.

మదరాసునుండి హైదరాబాదువరకు సరాసరి పోవు 1, 2, 3 తరగతులుగల ఒక స్పెషలు కలకత్తా మెయిలులో రైల్వేఅధికారులు ఏర్పాటు చేసిరి.

జయప్రకాశ నారాయణ దంపతులకు కారు ప్రమాదం

న్యూఢిల్లీ, ఏప్రిలు 1: నేటి ఉదయం సోషలిస్టు నాయకుడు జయప్రకాశ నారాయణ, ఆయన భార్య ప్రభావతి గార్లు ఢిల్లీ హాస్పిటలుకు కారులో తిరిగి వస్తుండగా దార్లో ఎదురుగా 15 మైళ్ళ దూరాన కారు ప్రమాదానికి గురి అయినారట. జయప్రకాశ నారాయణకు దెబ్బ [illegible] ప్రభావతీ [illegible] దెబ్బలు తగిలినవట. దార్లోంగన్ డిల్లీ ప్రయాణికులు కొంపదిరి వెంటబెట్టుకొని ప్రమాదం జరిగిన చోటుకి వెళ్ళారు. వైద్యులు కూడా [illegible] ప్రథమ చికిత్స చేశారు.

రోవెన్ హత్యా కేసు

మరి ఇద్దరు సాక్షుల విచారణ

హైదరాబాదు, ఏప్రిలు 1: బిడ్లి కొటుకు గ్రౌండు ఇంజనీరు ఫ్లైటు లెఫ్టినెంట్ హారిస్ రోవెన్ హత్యకు తోడ్పడినందుకు బ్రిగేడియరు సయ్యదు హబీబును విచారిస్తున్న కోర్టు మార్షలులో నేడు ప్రాసిక్యూషను తరఫున హైదరాబాదు సేనకు చెందిన కాప్టెన్ ఎ. ఎ. కాజ్మీ, మేజర్ కాయుస్ హుసేన్ అనేవాళ్లు విచారించబడ్డారు.

కాప్టెను కాజ్మీ ఈవిధంగా చెప్పాడు: సెప్టెంబరు 15 ఉదయం 7,8 గంటలమధ్య ముద్దాయి బీదరులోని బ్రిగేడు హెడ్ క్వార్టర్సుకువచ్చి కమాండింగు ఆఫీసరు కోసం అడిగాడు. సాక్షి కమాండింగు ఆఫీసరు కొరకు టెలిఫోనుచేశాడు. ఆయన వచ్చేలోగా సాక్షి మెస్‌కుపోయి వెళ్ళిపోయే ప్రయత్నాలు చూడసాగాడు. సాక్షి క్యాంపు లైన్సువద్ద కమాండింగు ఆఫీసరునుచూసి ఆయనకొరకు ముద్దాయి వేచియున్న విషయం తెలిపాడు. ముద్దాయితో మాట్లాడిన అనంతరం కమాండింగు ఆఫీసరు సాక్షిని బీదరులోనే ఉండమని చెప్పి, సాక్షి తాలూకు సరంజామా బాదుపోయేవారి వెంట పోతున్నట్లు తెలియజేశాడు. దీనికి సాక్షి తన అసమ్మతి తెలియజేయగా, కమాండింగు ఆఫీసరు ఇది ముద్దాయి ఆజ్ఞ అని చెప్పాడు.

మధ్యాహ్నం 12 గంటల ప్రాంతాల మేజరు కాజిమ్ హుసేను, కాప్టెను ఆలింఖానులనూ, లెఫ్టినెంటు గౌహరు నూ వెంట బెట్టుకొని కమాండింగు ఆఫీసరు స్టేషను నాగసులో వచ్చాడు. ముద్దాయి సాక్షితో ఈవిధంగా చెప్పాడు: "ఇక్కడ నీవొక్కడివే అధికారివి. ఇక్కడ మిగిలిఉండే సైనికులందరిపైనా అధికారం వహించి, బీదరు విమాన కేంద్రం మరామతు చేస్తున్న ఇంజనీర్లకు తోడ్పడు. మనుష్యులలో అరాజకం కలుగనీకు. అవసరమని తోస్తే ముందునుంచి పట్టాలను నిర్వహించవచ్చు. రెండవ బెటాలియను ఇటుగా వెళ్ళవచ్చును. వారికి కావలసిన సహాయమంతా చెయ్యి."

మరికొంత సేపైన తరువాత ముద్దాయి సాక్షిని ఏకంగాపిలిచి తాను, హమీదురు గులామ్ మొహియుద్దీన్, జమేదారు అధ్దులు ఖాదర్లకు ఇచ్చే ఉత్తరువులతో సాక్షిని జోక్యం కలిగించుకోవద్దని చెప్పాడు. సాక్షి అఖరు క్షణంవరకూ బీదరు వదల రాదనికూడా ముద్దాయి హెచ్చరించాడు.

తరువాత సాక్షి జహీరాబాదు పోయే రోడ్డుమీద హమీదారు గులామ్ మొహియుద్దీన్, గోవనులవంటి తన సైనికులు పోతూ ఉండటం చూసి తన జీపుకారు ఆపి, గార్డు కమాండరును, "ఎవరి ఆజ్ఞలపై బీదరువదలి పోతున్నారు?" అని అడుగగా, గార్డు కమాండరు తాము జహీరాబాదు పోతున్నామనీ, దారి నిర్మానుష్యంగా చీకటిగా ఉన్నదనీ చెప్పేడు. సాక్షి వారిని బీదరు తిరిగి రమ్మని ఆజ్ఞాపించాడు. సెప్టెంబరు 15వ తెల్లవారుత్రి. సాక్షి తన మనుష్యులను సులభంగా సత్తించగలిగాడు.

సాక్షి రాత్రి 10-30 కి మెస్సుకు తిరిగి వచ్చి తనకు చేరిన కొన్ని వార్తలనుబట్టి పరిస్థితి విషమించిందనీ, తానూ తన సైనికులూ బీదరుకద్దున్న కొండలోయలో రాత్రి గడపడం క్షేమమనీ తెలుసుకొన్నాడు. ఒకసారి విమానకేంద్రం చూసి మెస్‌కు తిరిగివచ్చేసరికి అక్కడ ఎవరూ లేరు. దీపాలు లేవు. మర్నాడు ఉదయం సాక్షి మెస్సుకు వచ్చేసరికి అక్కడ ఆయన సైనికులు కనిపించారు. పరిస్థితి అపాయకరంగా ఉండడంవల్లా, సైనికులలో నిరుత్సాహం జాస్తిగా ఉండడంవల్లా బీదరును వదలిపోవ సంకల్పించారు. సాక్షి మళ్ళీ మెస్‌కు పోయి అక్కడ ఎవరూలేరని తెలుసుకొన్నాడు. సాయంకాలం 7 గంటలవేళ హమీదారు మొహియుద్దీను కనిపించాడు. కాని రోవెన్ కనిపించలేదు. రోవెన్ ఏమని అడిగితే గార్డు కమాండరు (మొహియుద్దీను) సాక్షివేపు చూసి తలవంచుకున్నాడు. సాక్షి మళ్ళీ అదే ప్రశ్న అడుగగా మళ్ళీ అలాగే చేశాడు. తన ఉత్తరువులతో జోక్యం కలిగించుకోవద్దని ముద్దాయిచేసిన హెచ్చరిక జ్ఞాపకంవచ్చి సాక్షి తిరిగి అవిషయం ఎత్తలేదు. ముద్దాయి చేసిన ఉత్తరువులేమిటనే విషయం సాక్షి తెలుసుకోవలచలేదు. రోవెనును ఏం చెయ్యబోతున్నదీ సాక్షితో గులామ్ మొహియుద్దీను చెప్పలేదు. సెప్టెంబరు 26 న సాక్షి కర్నలు బెయిలీని చూచినప్పుడు రోవెను చేయబడిన ఉత్తరువులను గురించి ఆయనతో చెప్పలేదు.

అనంతరం మేజరు కాయుమ్ హుసేన్ను విచారణ జరిగి నేటి విచారణ ముగిసింది. (స్వ. వి.)

హైదరాబాదులో ప్రభుత్వము

శ్రీ రామానందతీర్థ ప్రకటన

హైదరాబాదు, మార్చి 31: ప్రజల నిజమైన అవసరములను తీర్చగలది ప్రజాప్రభుత్వము మాత్రమేనని హైదరాబాదు సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రామానంద తీర్థగారు నేడిచ్చట ప్రకటించిరి.

స్వామీజీ కిసానులూ, కార్మికులూ సభలో ఉపన్యసించుచు, కాంగ్రెసు ప్రజలకు యిప్పటికంటె హెచ్చు సేవచేయ వీలుకలుగుటకు, కిసానులు, కార్మికులు హెచ్చుగా కాంగ్రెసులో చేరవలెనని ఉద్బోధించి యిట్లనిరి: "హైదరాబాదు భవిష్యత్ ప్రభుత్వము విద్యావంతుల ప్రభుత్వముగా గాని, పెట్టుబడిదార్ల లేక జాగీర్దార్ల ప్రభుత్వముగా గాని యుండదు. భంగీలవంటి బీద ప్రజల ప్రభుత్వమై యుండును. హైదరాబాదులో ముందేర్పడు వ్యవస్థ స్వరూపము యిప్పుడు సూచనగా తెలియుచున్నది. త్వరలో మనము హైదరాబాదు రాజ్యాంగ పరిషత్తును ఎన్నుకొనబోవుచున్నాము. హైదరాబాదు భవిష్యత్ రాజ్యాంగ విధానమును నిర్ణయించు ఈ సంస్థ నేర్పరుచుటలో ప్రతివానికి, విద్యావంతునికి విద్యావిహీనునికి, ధనికునికి బీదవానికి సమానావకాశ ముండును. వయోజనులందరు ఓట్లుచేయు హక్కు యిప్పుడు మనకు లభించుచున్నది. ఇది యిట్లుండ అత్యధిక సంఖ్యాకులుగానున్న బీదలు విద్యావంతులనుజూచి, ధనికులనుజూచి భయమంద నవసరములేదు. హైదరాబాదు సంస్థానములో విద్యావంతులు, ధనికులు బహు స్వల్పముగానున్నారు. మతసామరస్యము అత్యవసరము. అందరు గొప్ప త్యాగములు గావించినగాని ముందు నెరవేర్చవలసిన పనులను మనము నెరవేర్చజాలము. దేశము సంపన్నమైనదిగాను, సౌభాగ్యవంతముగాను ఉండవలెనంటే అందరు తమ విభేదములను తొలగించుకొని కలిసి పనిచేయవలెను. ప్రజల అవసరములు లెక్కకు మిక్కిలిగా యుండువానిలో బహు స్వల్పభాగమును మాత్రమే సంస్థాన కాంగ్రెసువారు తీర్చగలిగియున్నారు. ప్రజావసరములను తీర్చగలది ప్రజాప్రభుత్వము మాత్రమే. బీదల సమస్యలను పరిష్కరింపగల ప్రభుత్వమును స్థాపించుటే హైదరాబాదు సంస్థానకాంగ్రెసు ఆశయము."

హైదరాబాదులో ప్రధాన కమ్యూనిస్టుల అరెస్టు

హైదరాబాదు, మార్చి 31: మిలిటరీ, పోలీసు శాఖలవారు తీసుకున్న సంయుక్త చర్యలవల్ల కడచినకొలది దినాలలో, వరంగల్ జిల్లాలో 22 కమ్యూనిస్టులు అరెస్టు చేయబడ్డారు. వీరిలో కమ్మంమెట్టుపార్టీకి దళ్ళు పెట్టుబడిపెట్టే సి.ఆర్. రెడ్డికూడా వున్నాడు.

ఇటీవల సెంట్రల్ జైల్లోనుంచి తప్పించుకు తిరుగుతున్న రావు కూడా పట్టుబడ్డాడు. బంగారం, నగలు, ఇత్తడి సామగ్రి, కుర్చీలూ వగైరా చాలా చోరీ ఆస్తికూడా పట్టుబడ్డది.

"నల్లగొండ జిల్లాపార్టీ డిక్టేటర్‌గా తలంచబడుతున్న బి. వై. రెడ్డి ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు అరెస్టయినారు. కొంతధనం, ఆస్తి, ఆయుధసామగ్రీ కూడా వారివద్ద దొరికింది.

కమ్యూనిస్టులు అపహరించిన స్త్రీ, శిశువులా

హైదరాబాదు, ఏప్రియల్ 1: ఒక స్త్రీని ఆమె ఇద్దరు బిడ్డలను కమ్యూనిస్టులు ఎత్తుకొని పోయినట్టు ఇక్కడికి వార్త వచ్చింది. వీరి వద్దనుంచి కొంత సొమ్ము తీసుకొనడానికి కమ్యూనిస్టులు వారిని ఎత్తుకపోయి తిరిగి వదలివేశారు.

హైదరాబాదులో మత సంఘర్షణ

హైదరాబాదు, ఏప్రియల్ 1: హైదరాబాదు నగరంలో మార్చి, 30, 31 వ తేదీలలో కార్వాన్ ప్రాంతంలో తిరిగి చిన్ని మత కలహం బయలుదేరింది. ఇంత వరకు వచ్చిన వార్తలనుబట్టి ఒకరు మరణించాడు. తొమ్మండుగురికి గాయాలు తగిలినై.

వి. కె. కృష్ణమీనను ఢిల్లీరాక

న్యూఢిల్లీ, ఏప్రిలు 1: లండను లో ఇండియా హైకమిషనరుగా ఉన్న వి. కె. కృష్ణమీనను ఢిల్లీ చేరారు. ఆయన ప్రధాని నెహ్రూతోనూ, సర్ గిరిజా శంకర్ బాజపేయితో కలుసుకున్నారు. ఆయన ఇక్కడ ఒకవారం రోజులుండి తిరిగి లండను పోతారట.

హైదరాబాదు సంస్థాన పోలీసుబలం

200 మంది సబిన్స్పెక్టర్ల నియామకం

హైదరాబాదు, ఏప్రిల్ 1: హైదరాబాదు సంస్థాన పోలీసుబలంలోకి క్రొత్తగా ప్రవేశ పెట్టటం ప్రారంభమైనది. ప్రథమంగా అధిక సంఖ్యాకుల వర్గంనుంచి 200 మంది సబిన్స్పెక్టర్లు త్వరలో చేర్చుకొనబడుదురు. మిక్కిలి తక్కువ ప్రాధాన్యము బహుసంఖ్యాకులకే బయటివారికిచూసి వదలభోస్తు చేయుటానికి ఆటంకమేమీ ఉండదని తెలియుచున్నది. క్రొత్తగా చేర్చుకొనబడిన వారికి శిక్షణ ఇచ్చుటకు తగు ఏర్పాటు చేయబడినది.

వెనుకబడిన దేశాల అభివృద్ధి

భారత ఆర్థిక శాస్త్రవేత్త సూచనలు

లేక్‌సక్సెస్, మార్చి 30: పారిశ్రామికంగా వెనుకపడిఉన్న దేశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం చేసేందుకు, లోకోద్ధరణ సంఘం ఛత్రచ్ఛాయలో, ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ ఆర్థికసంస్థ నొకదానిని నెలకొల్పుట ఉచితమని, భారతప్రతినిధి వి. కె. ఆర్. వి. రావు కొంతమంది ఆర్థిక శాస్త్రవేత్తలకు సూచించాడు. ఈ ఆర్థికశాస్త్రవేత్తలు, వెనుకపడిఉన్న దేశాలను పారిశ్రామికంగా అభివృద్ధిచేయడానికి మార్గములను గురించి ఆలోచించుచున్నారు.

"వెనుకపడిన దేశాలను పారిశ్రామికముగా అభివృద్ధి చేయాలంటే ఎంతో కృషి చేయవలసి ఉంది. ఈ బృహత్కార్యాన్ని నిర్వహించగల సాధనసంపత్తి, అంతర్జాతీయ బ్యాంక్‌కు లేదు. బ్యాంకు యిచ్చే ఋణాలు వాటిపై వసూలుచేసే వడ్డీరేటు, ఋణాలు చెల్లించడానికి నిర్ణయించే గడువులన్నీ, వెనుకపడిన దేశాల అభివృద్ధికి దోహదమిచ్చేటట్లుగాలేవు. ఇక ప్రైవేటుగా వ్యక్తుల పెట్టుబడి చాలినంతలేదు. యీ పెట్టుబడి అవసరమైన దేశాలకు లభించగలదనే ఆశలేదు. అదిగాక ప్రైవేటు ఋణాలు, ఏ పద్ధతిలో లభిస్తే తమకు ప్రయోజనకారిగా ఉండగలవని, వెనుకపడిన దేశాలు వాంఛిస్తున్నవో ఆ పద్ధతిలో, యీ ఋణాలు లభించడం దుర్లభం. ఇది యిలాఉండగా ఒక దేశ ప్రభుత్వం మరొకదేశ ప్రభుత్వానికి ఋణమిస్తే, దానితో రాజకీయమైనవి జత చేయడం తప్పదు. ఈ ఋణము ఎంతలభించగలదు, ఏ దేశమునకు లభించగలదు, ఏ ప్రయోజనార్థం లభించగలదు—యీ మొదలగునవి యుద్ధము; యుద్ధము సంభవించగలదు. అనే భీతిపైన ఆధారపడి ఉన్నవి కంటినీ. మార్షల్ ప్రణాళిక మొలటావ్ ప్రణాళిక, బ్రిటిషు ఋణాలు మొదలగునవన్నీ యీ తరగతిక్రిందకు వచ్చేవే.

కాబట్టి అంతర్జాతీయ బ్యాంకు వ్యవహారాలకు ఎట్టి అవరోధము అభ్యంతరము లేకుండా, ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన ఒక క్రొత్త ఆర్థిక సహాయసంస్థ ఉండుట అవసరమని మనము తోచుచున్నది. ఇది లోకోద్ధరణ సంఘం ఛత్రంలో ఉండాలి. మార్షల్ ప్రణాళిక ఋణాలపై అమెరికా వారు లభించే ప్రతిఫలంలో కొంత, యీ సంస్థకు పెట్టుబడిద్రవ్యంగా యివ్వాలనినా సూచన" అని ఆర్. వి. రావుగారు తెలిపిరి.

సిరియాకు అరబ్ రాజ్యాల దూతలు

బీరూట్, మార్చి 31: సిరియాలో నిన్న జరిగిన స్థానిక విప్లవం పర్యవసానంగా ఏదిఏమైన రక్తపాతం సంభవించకుండా నిరోధించేందుకుగాను, ఈజిప్టు లెబనాన్, సౌదీ అరేబియాలు తమ తమ ప్రతినిధులను ప్రత్యేకంగా సిరియాకు పంపుతున్నట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చినది. సైనిక విప్లవాన్ని నడిపిన సిరియన్ సర్వసేనాని కర్నల్ హుస్నీ జయీం, పాలస్తీనా విషయంలోను, ఆర్థిక విదేశాంగ వ్యవహార రంగాలలోనూ, లెబనీస్ ప్రభుత్వంలో సిరియా సహకరించగలదని, హామీయిచ్చారట.

మోసం కేసుల విచారణ

విజయవాడ, ఏప్రిల్ 1: మోసంకేసులను విచారించుటకుగాను ఏర్పాటు చేయబడిన న్యాయస్థానమునకు పల్లెపాడు సుబ్రహ్మణ్యంగారు ప్రత్యేక మాజిస్ట్రేటుగా నియమింపబడిరి. పి. ఎల్. నాగసుబ్బా, శివాని, అన్సారి అనునువారు మోసానికి సంబంధించిన 9 కేసులలో నున్నారు. ఇందులో సుదటివారు, మూడవవారు బొంబాయిలో కొన్ని కేసుల సందర్భంలో విచారింపబడిరి. రెండవవారు పక్షవాతముకారణంగా పారిపోయినట. వీరు తాము వైకిల్లు దినుసుల బార్లమని చెప్పుకొంటూ అడ్వాన్సులు పుచ్చుకొంటున్నారట. వీరు ప్రజలనుండి కొన్ని లక్షల రూపాయలను వసూలు చేసినారట. ఈరాష్ట్రంలో అనేక చోట్ల యిట్లు వసూలు చేసినారట. ఐ. పి. సి. 420 సెక్షను క్రింద నేరముల కేసులు పెట్టబడినవి. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటరుగా వి. కంకభాషయ్య పంతులుగారు ప్రభుత్వంచే నియమింపబడిరి.

ఇండోచైనాకు ఫ్రెంచి అదనపు సేనలు

500 సైనిక శకటాలనుగూడ పంపుటకు ప్రభుత్వాలోచన

పారిస్, మార్చి 31: ఇండోచైనాలో 1 లక్ష 10 వేల ఫ్రెంచి సైన్యం ఉన్నదని, ఈసైన్యం, వియత్‌మిన్హ్ సేనల ఉపద్రవాన్ని అణచివేయుటకు సరిపోతుందని, ఫ్రెంచి ప్రభుత్వ వలసశాఖామంత్రి పాల్ కాస్టే ఫ్లోరెట్ నేటిరాత్రి ఫ్రెంచి జాతీయ సభ ఎసెంబ్లీలో వెల్లడించాడు.

వియత్‌మిన్హ్ సేనలు మొత్తం 80 వేలని యీయన అంచనా వేసి చెప్పాడు.

ఇండోచైనాకు బయటిదేశాలనుండి (బహుశః చైనా కమ్యూనిస్టుల), సంభవించే ప్రమాదం విషయమై ఫ్రెంచి ప్రభుత్వం ఒక కంట కనిపెట్టి ఉన్నదని, ఇండోచైనాకు అదనపు సేనలను, విమానాలను పంపుట గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని వలసశాఖా మంత్రి చెప్పెను.

ఇండోచైనాకు 500 సైనిక శకటములు పంపబడునని, అభిజ్ఞవర్గముల వారు అనుకొంటున్నారు.

మొసలితో పెనుగులాట

దుర్గాగాం (బీహారు), మార్చి 31: ముగ్గురు జాలరులు ఇచ్చటికి చేరువనున్న కీగాదతిలో చేపలుపట్టబోయిరి. దైవవశమున వారివలలో ఒక మొసలి తగుల్కొనెను. ఈ మొసలిని, పట్టుకొను ప్రయత్నములో ముగ్గురికి గాయములు తగిలెను. వారిప్పుడు ఆసుపత్రిలోనున్నారు. వలను చేదించి మొసలి తప్పించుకొని పోయెను. ఒకనికరచి, తక్కిన యిద్దరిని తోకతో ప్రహరించి అది తప్పించుకొనిపోయెను.

రిక్షా లక్షు స్వస్తి

కేంద్రప్రభుత్వ నిర్ణయం

ఢిల్లీ, ఏప్రిలు 1: [illegible] పార్లమెంటులో అడుగబడిన ప్రశ్నకు సమాధానముగా ఇండియా ప్రభుత్వ ఆరోగ్యశాఖమంత్రి రాజకుమారి అమృతకౌరు గారిట్లు చెప్పిరి.

నుంచి జబ్బుగాని, ఇతర శక్తుల జబ్బుగాని లేనటువంటి వృత్తి కాయలు మాత్రమే రిక్షాలాగుటకు తగుదురు. కాని, యిట్టి ఆరోగ్య పరిస్థితి చాలామందికి ఉండుటలేదు. కనుక ఈ నిష్ఠూరమైన కాయకష్టమును ప్రభుత్వము ఆమోదించుటలేదు. మనుష్యులు లాగేటటువంటి రిక్షాలపద్ధతిని వీలైనంత త్వరలో తొలగించివాని స్థానే మరొక పద్ధతి [illegible] తెచ్చుటకు ప్రయత్నించవలెనని రాష్ట్రీయ ప్రభుత్వములకు హెచ్చరించడమైనది.

సైన్యంలో దక్షిణ రాష్ట్రీయుల కొరత

బొంబాయి, మార్చి 31: సైన్యంలోని పై తరగతులలో దక్షిణ రాష్ట్రీయులకు ప్రాతినిధ్యం చాలా స్వల్పంగా ఉన్నదనీ, వివిధ రాష్ట్రీయులనుంచి సేకరణ సమానంగా జరుగక పోయినట్లయితే, సైన్యం ఉన్నత హోదాలో స్థానీయుల మయమై త్వరలోనే ఒక ప్రత్యేక సైనికజాతి మరల తయారు కాగలదనీ, సైన్య సేకరణ ప్రధానాధికారి బ్రిగేడియర్ ఎన్. డి. బలిమోరియా నేడిక్కడ హెచ్చరిక చేసెను. ఉదాహరణకు ప్రస్తుతం వివిధ శాఖలలో శిక్షణ పొందుతున్న 180 మంది కాడెట్లలోనూ 60 మంది తూర్పు పంజాబు వారనీ, 35 మంది యు. పి., 40 మంది ఢిల్లీ రాష్ట్రంవారనీ, తగిన అభ్యర్థులు రాకపోవడంచేత అనేక సీట్లు ఖాళీగా ఉండి పోతున్నవనీ; బలిమోరియా గారు చెప్పిరి.

తాలూకా రైతుకాంగ్రెస్ సంఘాల ఎన్నికలు

మార్కాపురం తాలూకా రైతు కాంగ్రెస్ సంఘానికి ... జి. కె. రామిరెడ్డిగారు అధ్యక్షులుగను, ... ఉపాధ్యక్షులుగను, ... ప్రధాన కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి. ... తాలూకా రైతు కాంగ్రెస్ సంఘానికి జి. వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షులుగాను, బి. సీతారామరెడ్డి ఉపాధ్యక్షులుగను, కె. శేషగిరిరావు ప్రధాన కార్యదర్శిగను, ... సహాయకార్యదర్శిగను ఎన్నుకోబడిరి.

[illegible]

తిరుపతి పురపాలక సంఘ సమావేశము

[illegible]

మునిసిపల్ కమిషనరుకు సన్మానము

[illegible]

62 రు మగసర్పుల శిక్షణ

[illegible]

పార్లమెంటులో బెవిన్ స్థానం: పామీదత్తుపోటీ

లండన్, మార్చి 31: ... విదేశాంగమంత్రి, ఎర్నెస్ట్ బెవిన్ తో పార్లమెంటు సభ్యత్వానికి పోటీ చేయడానికి కమ్యూనిస్టు పక్షపు అభ్యర్థిగా పామీదత్తుగారు ఎన్నుకోబడ్డారు.

వచ్చే ... రాత్రి ... ఎన్నిక ప్రచారోద్యమ ప్రారంభ సమావేశాన్ని జరుపుతారు. ఆసమావేశంలో కమ్యూనిస్టు పక్ష కార్యనిర్వాహకవర్గ సభ్యులు ... పాల్గొంటారు.

గత ఎన్నికలలో ... [illegible]

వస్త్రాల ధరల హెచ్చింపు

[illegible]

ఆంధ్ర భాషాభివర్ధనీ సభ

[illegible]

కుంటూరుజిల్లా హామియోపతి వైద్యుల సమావేశం

[illegible]

హైదరాబాదులో రెండు పెద్ద హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులు

మొత్తం 11 ప్రాజెక్టులగూర్చి ఆలోచన

హైదరాబాద్, ఏప్రిల్ 1: హైదరాబాదు ప్రభుత్వం ప్రస్తుతం రెండు పెద్ద హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రారంభకాని పని చురుకుగా జరిగించుచున్నారని తెలియుచున్నది. ఈ రెండు నిజాం సాగర్, తుంగభద్ర ప్రాజెక్టులు. ...

[illegible]

కాబూల్ బొంబైల మధ్య వైర్లెస్ సౌకర్యం

త్వరలో ఆఫ్ఘనిస్థాన్ ఇండియా ఒప్పందం

[illegible]

నగాలికుల పునరుద్ధరణ

[illegible]

బనగానపల్లి, పుదుక్కోట లకు చట్టముల పరిధి

[illegible]

స్వగ్రామానికి తరలిపోవడానికి శ్రీ రెడ్డియారు సంకల్పం

[illegible]

శ్రీ కుమారస్వామి రాజాగారి డిల్లీ ప్రయాణము

ఆరవతేదీ ఉద్యోగ స్వీకార నిర్ణయము

[illegible]

మంత్రివర్గ నిర్మాణము

[illegible]

కొత్త మంత్రివర్గం

[illegible]

నాయకుని ఎన్నిక

[illegible]

"హృదయాలు మారవలెను"

[illegible]

నాన్కింగ్‌లో కర్ఫ్యూ ఉత్తర్వు అమలు

[illegible]

విద్యార్థులకు సైనికోద్యోగులకు సంఘర్షణ


[illegible]

మదరాసు ధరలు

[illegible]

న్యూయార్కు దూది

[illegible]



ఒకటవ స్క్వాడ్రన్ చెందిన వాపతి విమానములలో ఒకదానిని భారత వైమానిక డెక్నీషియనులు కొంతమంది సవరించి సిద్ధముగ నుంచుచున్నారు.

భారత విమానదళ షోడశ వార్షికోత్సవము

న్యూఢిల్లీ, మార్చి 31: 1949 ఏప్రిల్ 1 వ తేదీ, రాయల్ ఇండియన్ విమాన బలగము షోడశవార్షికోత్సవదినము. మొదటి రాయల్ ఇండియన్ విమానదళం యేర్పడి నాటికి సరిగ్గా 16 యేండ్లు నిండుతాయి.

1925 లో స్కీను కమిటీ శిఫార్సు చేయడంతో, ఇండియా స్వంతంగా విమాన బలం ఏర్పాటు చేసుకోవాలనే భావం మొట్టమొదటగా కలిగింది. 1933 లో కరాచీలో ఇండియన్ విమానదళం మొదటిజట్టు ఏర్పాటు చేయబడింది. 1939 నాటికల్లా ఈ జట్టు సర్వాంగశోభితంగా, సర్వసాధన సంపత్తితో తయారైంది. వాయవ్య సరిహద్దు రాష్ట్రంలో జరిపిన చర్యలలో విశేషానుభవం గడించి, నంబర్ 1 రాయల్ ఇండియన్ విమానదళం మైనది.

ఇంతలో ద్వితీయ ప్రపంచ సంగ్రామం వచ్చింది. ఈ సంగ్రామ జ్వాలలు యావత్తు ఆసియాఖండాన్ని ఆవరించగలవనే భయం ప్రబలుటతో, ఇండియన్ విమానశాఖ వృద్ధి ప్రణాళికలు సత్వరం అమలుజరిపే పని ప్రారంభమైంది. 1940 కల్లా బొంబాయి, కలకత్తా, మద్రాసు కొచ్చిన్ కరాచి నగరములలో, కోస్తారక్షణకు ఇండియన్ విమానయాన గస్తీదళములు మొదలుపెట్టాయి. ఈ గస్తీ విమానములకు, వలంటీర్ రిజర్వు ఆఫీసర్లు-వీరిలో చాలా మంది భారతీయులే-నడిపారు. 3 వేల మైళ్ల నిడివిగల ఇండియా కోస్తారక్షణ భారంయావత్తు విమానదళంపై బడింది.

బర్మా యుద్ధం

కీర్తిశేషులైన, ఎంగ్ కమాండర్ కె. కె. మజుందార్ ఆధ్వర్యాన నంబర్ 1 విమానదళము, జపానుపై యుద్ధంలో పాల్గొన్నవి. బర్మాయుద్ధం మొదటి ఘట్టంలో, మిత్రమండలి సేనలకు, ఈ దళము, ఆకాశమార్గాన చక్కనికవచంగా పనిచేసింది. 1942, 1943 లలో యేర్పాటైన మిగతాదళాలుకూడా బర్మాయుద్ధం రెండవఘట్టం ప్రశంసనీయంగా పని చేశాయి.

1944 నాటికి ఇండియన్ విమానబలము చాలా విస్తరింపబడి ఆధునిక ఆయుధ సంపత్తి సమకూర్చుకొన్నది. ఈ బలంలో రెండుదళాలు, వాల్టీ వెంజెన్సు డైవ్ బాంబర్లను, 6 తుపాను యుద్ధవిమానములను, గస్తీవిమానములను, నేలపై శత్రుసేనలను దెబ్బతీసే విమానములను కలిగి ఉన్నవి. ఇంఫాల్ నుండి మాండలేకు, రంగూన్ 14వ భారత పటాలము సాగించిన చరిత్రాత్మక పురోగమనంలో, భారత విమాన దళములు చాలా సన్నిహితమై తోడ్పాటునొసగి, మిథియాడాంగ్, మాంగ్డా ఆక్యాబ్ మెయిజర్ కాంగ్వా, రామ్రీ రంగములలో భారతసైన్యం సాధించిన విజయ పరంపరలో ప్రశంసనీయమైన భూమికను నిర్వహించినవి.

1944, 1945 లలో, భారత విమాన దళములు, యుద్ధవ్యూహములు, దండయాత్రలకు సంబంధించిన అనేక చర్యలను జయప్రదముగా నిర్వహించుటేగాక, దోమలతో నిండియున్న అరణ్య ప్రాంతాలలో డి. డి. టి మందును చిమ్మి శత్రువుల కంటపడకుండా ఆర్కాన్ తీరంలో నేలపైనా నీటిపైన సేనలు దిగుటకు పొగ తెరలను కల్పించుట, మన సేనలకు సప్లయిలను పడవేసే విమానములకు తోడ్పడుట — యీ మొదలగు పనులెన్నో చేసినవి.

ఇండియన్ విమానోద్యోగులు అనేక మంది, ఇంగ్లండులో ఇతర దేశాల్లోనూ ఉన్న రాయల్ విమానోద్యోగులతో కలసి అనుభవం గడించుటకు యేర్పాట్లు చేయబడినవి. యూరప్‌లో శత్రు ఆక్రమిత ప్రాంతాలపై విమానదాడి పనులలో అనేక మంది భారతీయ వైమానికులుకూడా పంపబడిరి.

'రాయల్' బిరుదు

రెండవ ప్రపంచ సంగ్రామంలో ఇండియన్ విమాన బలం సాధించిన ఘన కార్యములను ప్రశంసాచిహ్నంగా, జార్జి చక్రవర్తి ఇండియన్ విమాన బలమునకు "రాయల్" ఇండియన్ విమాన బలమను బిరుదిచ్చాడు.

బర్మా యుద్ధంలో వీరోచిత పాత్ర నిర్వహించి రాయల్ ఇండియన్ విమాన బలగము మాతృదేశానికి తిరిగివచ్చి, స్వాతంత్ర్య కార్యక్రమానికి పూనుకొన్నది. అయితే, ప్రశంసాపాత్రముగా నిర్వహించిన ప్రతిపనికీ, జరుగాన్పుడు చేసిన ప్రతి చర్యకు, ఇండియన్ విమానదళము ఎంతో మూల్యము చెల్లించవలసి వచ్చినదనే సంగతి మరువరాదు. అయినప్పటికీ, యుద్ధరంగాలలో గడించిన అపార అనుభవం, తరువాత సంభవించిన అసాంతర పరిస్థితుల్లో మాతృదేశాన్ని ఆదుకోవడానికి చాలా ఉపకరించినది.

1943 ఏప్రిల్‌లో, 4 వ నంబర్ స్పిట్ ఫైర్ దళము, మరికొన్ని ప్రఖ్యాత భారత సైన్య దళములతో, జపాను ఆక్రమణ సేనలలో ఒక భాగంగా అక్కడికి పంపబడినది. ప్రాప్తిగా భారతీయ మయమైన విమానదళము, విదేశాలకు పంపుట ఇదే ప్రథమం. బ్రిటిష్ అమెరికన్, ఆస్ట్రేలియన్, న్యూజీలండ్ ల విమాన బలములు నిర్వహించే సంయుక్త కార్యభారంలో పాలు పంచుకొన్నది.

ఇంతలో భారతదేశం విభాగమైనది. తత్ఫలితంగా ఇండియన్ విమాన బలమునకు 7 యుద్ధ విమానదళములు 1 సరఫరా దళము మాత్రమే మిగిలినవి. విమానబలము పునర్నిర్మించుటకు సమర్థమైన చర్యలు తీసుకొనబోయేముందే, పాకిస్తాన్ నుంచి కొండజాతులను చేరవేయబడిన కార్యభారం వచ్చిపడింది.

కాశ్మీర్ యుద్ధం

కాశ్మీర్‌లో రాయల్ ఇండియన్ విమానదళములు సాధించిన ఘన కార్యములు అత్యద్భుతములని చెప్పవలెను. శ్రీనగరుకు సమీపమైన పూంఛ్ పట్టణం నుంచి 30 వేలమంది కొండజాతులను చేరవేయుటలో సహా, తనను వప్పగింతపెట్టిన ఎన్నో క్లిష్టతమమైన పనులను రాయల్ ఇండియన్ విమానబలగము సాధించినది. ఎత్తుగా ఎదురుటకు తను సౌకర్యాలులేని చోట, ఎవరికీ 12 వేల అడుగుల ఎత్తులో అప్పటికప్పుడు ఆదరాబాదరాగా నిర్మించి విమానాశ్రయాలలో దిగుతూ, లేహ్ మొదలగు రంగాలలో మనసేనలకు టన్నులకొలదీ సప్లైలను అందచేసినవి.

కాశ్మీర్ యుద్ధం ఒకవంక సాగుతుండగానే, హైదరాబాద్‌పై పోలీసుచర్య తటస్థించింది. 5 రోజులపాటు జరిగిన యీ పోలీసుచర్యలో, విమానదళములు, భూసేనలకు అంగరక్షకులుగా పనిచేసి పోలీసు చర్య జయప్రదం చేసినవి.

అభివృద్ధికి ప్లానులు

రాయల్ ఇండియన్ విమానబలగమును ముందు ముందు యింకా త్వరితంగా అభివృద్ధి చేయడానికి ప్లానులు తయారు చేయబడి ఉన్నవి. టెక్నికల్, సప్లై సిబ్బంది, విమాన కేంద్రకార్యాలయంలో ఇదివరకున్న విమానోద్యోగ బృందమునకు అర్హమైన జేపనీస్ స్టాఫ్ కు యిటీవల జత చేయబడినదే. రాయల్ ఇండియన్ విమాన దళములపై అజమాయిషీ వహించి, వాటిని తన అదుపులో నడిపే ఆపరేషనల్ గ్రూపు (పాలం), శిక్షణ యిచ్చే గ్రూపు (బెంగుళూరు) యివిగాక, సెంట్రల్ మెయింటెనెన్సు ఆర్గనైజేషన్, ఒకటి కూడా యేర్పాటు చేయబడింది. ఈ ఆర్గనైజేషన్‌లో విమానములను జత కూర్చడం, పరిశీలించడం, మరమ్మత్తు చేయడం, విమానములు సరిగ్గా ఉన్నదీ లేనిదీ తనిఖీ చేయడం, మొదలగు పనులు జరుగును;

విమాన దళంలోకి ఎంపిక కాబడినవారిని విద్యా, ఉద్యోగ శిక్షణకు బ్రిటన్‌కు పంపబడుచున్నారు. విమానబలగాన్ని విస్తృతం చేయుటకు అవసరమైన శిక్షణను సమకూర్చే నిమిత్తం విడిగా ఒక ఏజెన్సీ ఏర్పాటుచేయబడింది. ఆర్. ఐ. ఎ. యఫ్. ఉద్యోగులకు, స్టాఫ్ కాలేజి విద్యగరపబడుచున్నవి. ఈ ఉద్యోగులకు శిక్షణగరపుటకు ప్రత్యేకతనగతి వచ్చే మేనెలనుంచీ, మిలిటరీ స్టాఫ్ కాలేజిలో ప్రారంభింపబడును. ఎంపికోబడిన వైమానికులకు ఉద్యోగులకు ఉన్నతసాంకేతిక విద్యగరపుటకు, ఒక కాలేజి నెలకొల్పవలెనని గూడా ఆలోచనలో ఉన్నది.

రాయల్ ఇండియన్ విమాన బలగమునకు, బ్రిటన్ నుంచి వాంపైర్, జెట్ విమానములను తెప్పించనైనది.

ఇదివరకే ఇతరదేశాల విమాన బలగములతో పోల్చిచూస్తే, మన విమాన బలగము చాలా చిన్నదనని చెప్పాలి. ఏమైనా దేశాల భారత భూభాగాన్ని రక్షించదగినంత పెద్దదికాదు. అయినా, యిప్పుడు నిర్మితమైనది ఘట్టి పునాది. ఈ పునాదిపై ఎంత పెద్ద భవనాన్నైనా నిర్మించవచ్చు.

గత చరిత్రే, భవిష్యత్తుకు సూచికమైతే, షోడశవర్ష ప్రాయమైన ఇండియన్ విమానదళము, ముందు ఎంతో అభివృద్ధి కాగలదనే, దృఢనమ్మకముతో పరిపూర్ణ విశ్వాసంతో మనం నిరీక్షించవచ్చు.

రాయలు విమానశాఖకు భారత విమానశాఖవారి అభినందన సందేశం

న్యూఢిల్లీ, మార్చి 31: రాయలు విమానదళం (బ్రిటన్)వారి 16 వ వార్షికోత్సవ సందర్భాన, భారత విమానశాఖా నాయకుడు ఎయిర్ మార్షల్ ఎస్. ముఖర్జీ, ఓ. బి. ఇ, లండనులోని భారత హైకమీషనరు ద్వారా రాయలు విమానదళానికి ఈ క్రింది అభినందన సందేశం పంపారు:

"1949 ఏప్రిలు 1 న రాయల్ భారత విమానదళానికి చెందిన వారమందరమూ మీకు మా హృదయపూర్వక అభినందనలు అందజేస్తున్నాము.

"అమరులైన మీ వీరుల సంప్రదాయాలను అవలంబించి, మా విమానశాఖను నిర్మించడంలో ఉత్సాహం కల్పించిన మీ విమాన శాఖయొక్క సేవాతత్పరతా, త్యాగశీలతా, సౌభ్రాతృత్వమూ భక్తి గౌరవాలతో స్మరించి రాయలు భారత విమాన శాఖకు చెందిన అందరమూ మీకు జోహారు చేస్తున్నాము."

వైమానికశాఖకు జనరల్ కరియప్ప శుభ సందేశం

అంబాలా, ఏప్రిల్ 1: భారతీయ వైమానికశాఖ 16 వ వార్షికోత్సవ సందర్భమున సర్వసేనాని జనరల్ కె. ఎమ్. కరియప్ప వైమానిక శాఖానాయకునికి ఈ క్రింది వినయముగా అభినందన సందేశమును పంపెను. జమ్ము కాశ్మీర్ సంస్థానములో వైమానికదళము చేసిన అద్భుతకృషిని కరియప్ప తన అభినందన సందేశములో వేనోళ్ల ప్రశంసించెను.

జనరల్ కరియప్ప పంపిన సందేశమిది:- "భారతీయ వైమానిక శాఖా చరిత్రయొక్క ప్రథమాధ్యాయమును మీరు సువర్ణాక్షరములతో లిఖించిరి. గత సంవత్సరము జమ్ము కాశ్మీర్ సంస్థానములో మీరు చేసిన మహత్కార్యములను కనులారా కాంచినవాడను, మీరు ఈ ఒక్క ఏడులోనూ జేసిన కృషి ముందు అంతకు పూర్వం చేసిన దీర్ఘకాల కృషి యావత్తు లెక్కకు రాదేమోనని నాకు అనిపించినది. మీరు మీ కార్యక్రమమును ఆరంభించిన తీరు చూడగా, అచిర కాలములోనే భారతీయ వైమానిక శాఖకు ప్రపంచమందు అగ్రస్థానము లభించగలదని నాకు దృఢ విశ్వాసము కల్గుచున్నది.

మన వైమానిక శాఖకూ భూతల సైన్యములకూ మధ్య సహకారము చిరకాలము నుండి ఏర్పడియున్నది. జమ్మూ కాశ్మీర్‌లో మన విధి నిర్వహణయందు మీరు ఇచ్చిన తోడ్పాటు అమూల్యమైనది. నా తరఫునను సైన్యంలోని వివిధ తరగతుల తరఫునను మీకు ఈ నాడు శుభప్రదమైన జన్మదినోత్సవమునే గాకుండా జయప్రదమైన భవిష్యత్తును కూడా ఆకాంక్షించుచున్నాను."

రక్షణశాఖా మంత్రి సందేశం

న్యూఢిల్లీ, ఏప్రిలు 1: భారతీయ వైమానికశాఖ 16 వ జన్మదినోత్సవ సందర్భమున రక్షణ శాఖామంత్రి సర్దార్ బల్దేవ్ సింగ్ వైమానికశాఖా సేనానికి ఈ క్రింది అభినందన సందేశమంపెను:

16 ఏళ్ళ స్వల్పవ్యవధిలో భారతీయ వైమానికశాఖ ఒక ఉజ్వలమైన సంప్రదాయమును దృఢమైన అంగబలమును చేకూర్చుకున్నది. కాశ్మీర్‌లో యువక వైమానికులు, యంత్రనిపుణులు ఇతర ఉద్యోగులు ప్రదర్శించిన ధైర్య సాహసములను గమనించిన వారికి ప్రపంచంలో ఇదివరకు జరిగిన ఏ విమాన సంగ్రామంలోనూ ఇంత కౌశలము సహనమూ ఇంతటి శక్తియుక్తులు ప్రదర్శింపబడి యుండవని అనిపించక మానదు. ఉత్తుంగమైన గిరిశృంగములనడుమ ఒందు పేసి ఎండిపోయిన కొండ లోయలలోనూ, శత్రు శతఘ్నులకు గురిఅగుచున్న ఇరుకు స్థలముల విడదనూ విమానములను ఒడుపుగా దింపుకొనుట, యీ మొదలైన నానావిధ సాహసకృత్యములను చూచి ఎంతో గర్వించదగి వయస్సులో ఉన్న మన వైమానిక శాఖయొక్క భవిష్యత్తుకు ఇవి సూచకమైన నాంది ప్రస్తావన. ఈ జన్మదినోత్సవము సందర్భమున మీకు సమస్త భారతదేశము ఉజ్జ్వలమైన భవిష్యత్తు చేకూరు గాక అని ఆశీర్వదించుచున్నది.

విమాన చోదనలో ఉత్తమ విద్యార్థికి బహుమానం


అంబాలా, ఏప్రిల్ 1: నేడు భారత వైమానిక శాఖ 16 వ జన్మదినోత్సవ సందర్భమున భారతీయ మిలిటరీ విమాన దళములు నానావిధ విన్యాసములలోనూ ప్రదర్శనములలోనూ ఆకాశమందు విహరించి వాపసులను ప్రదర్శనములు కావించినవి. విమాన చోదన విద్యలో ప్రతి సంవత్సరం ప్రథమస్థానమందు ఉత్తీర్ణుడైన విద్యార్థికి ఒక ప్రత్యేక బహుమానం ఇవ్వబడునని గవర్నర్ జనరల్ రాజగోపాలాచారి గారు ప్రకటించిరి. ఈ బహుమానం ఏ రూపంగా ఇవ్వవలెను అన్నది దరిమిలాను నిర్ణయింపబడును. ఈ సంవత్సరం సుక్మన్ అనే విద్యార్థికి ఈ బహుమానం వచ్చింది. మరి కొంతమందికి కొన్ని ప్రత్యేక శాఖలలో బహుమానములు వచ్చినవి.












ఆంధ్రపత్రిక
ఆదివారం ఏప్రిల్ 3, 1949
సారస్వతానుబంధము



ఓహియోలోని టోలెడో మ్యూజియంలో చిన్న పిల్లల చిత్రకళా శిక్షణ తరగతి.



టోలెడో మ్యూజియంలోని చిన్నపిల్లల సంగీత శిక్షణతరగతి. మ్యూజియములోవున్న రికార్డులు వింటూ చిన్నపిల్లలు ఆనందిస్తున్నారు.

చిత్రవస్తుప్రదర్శనశాలలలో చిన్న పిల్లలకు కళాశిక్షణ

అమెరికాలో ప్రత్యేకకృషివివరణ

[జేన్ జేకబ్స్]

ఒకప్పుడు అమెరికాలో చిన్నపిల్లల కు మ్యూజియమ్‌లకు వెళ్ళటమంటే ఏదో భయంభయంగా, చాలా బిగులుగా ఉండేది. ఆ మాటకొస్తే, పెద్దవాళ్ళకుకూడా విసుగు తలనొప్పిగానే ఉండేది. ఆ రోజుల్లో మ్యూజియమ్ ఉద్యోగులు తాము మహా పండితులమనీ, దేశపురాతన సాంస్కృతిక సంపదఅంతా తమమూలానే భద్రంగా బతికిఉంటోందని అనుకొనేవాళ్ళు.

కాని, నలభై ఏళ్ళక్రిందట, ఆ ఉద్యోగాల్లో కొంతమందికీ, మరికొందరు శిశు విద్యోపాధ్యాయులకూ, ఈ మ్యూజియమ్‌లలో వస్తువులను, శిశువుల విద్యావిధానంలో సరిగా ఉపయోగిస్తే, శిశువు విజ్ఞానాన్ని, కల్పనాశక్తినీకూడా వృద్ధిపొందించవచ్చునని ఆలోచనతట్టింది. కాని ప్రప్రపంచంలో ఈ ప్రయత్నాలు సరియైన [illegible]

[illegible]

ఆనందించటం నిత్యం మ్యూజియంలో జరుగుతూనే ఉంటుంది.

చెట్లక్రింద చిత్రలేఖనం

జోహియో, క్లీవ్‌లాండు మ్యూజియమ్ ఆఫ్ ఆర్ట్సులో, పిల్లకు ప్రత్యేకం సంగీతం, చిత్రకళా, తరగతులలో పాఠాలు చెపుతారు. తరగతిలో చదువు పూర్తికాగానే పిల్లలు మ్యూజియం ఆవర [illegible]

[illegible]

అభిరుచికి ప్రాధాన్యం

[illegible]

స్వేచ్ఛా విహారం

[illegible]

బాలుడే దర్శకుడు

[illegible]

...గ్రహించి, ఉపాధ్యాయుడు శిక్షణ ఇస్తాడు. ఈపై శిక్షణ, యెంత స్వల్పముగా ఉంచేందుకు పోతుందో, అంత స్వల్పంగానూ ఉంచేందుకే అమెరికన్ విద్యావేత్తలు ప్రయత్నిస్తున్నారు. బడితరగతివారికిగా చదువు శిక్షణగా నేర్పటంకంటె, పిల్లవానిలో సృజనాశక్తి, కుంటుపడకుండా వికాసం చెందేందుకు తగినంత మాత్రంగానే విధానాలను మార్చుకొని శిశువిద్యావిధానాలను నవీనం చేస్తున్నారు. కాని అసలు ఏమీ చెప్పకుండా పిల్లలను వదలేస్తే నూటికో లేదు కోటికొకడు ప్రతిభాశాలి బైటపడినా, సామాన్య విద్యార్థులకు హానికరంగా పరిణమిస్తుందని, ఈ మ్యూజియంలోని ఉపాధ్యాయుల అనుభవము. అందుచేత పూర్తిగా విడిచివేయటమూ కాక, పిల్లవాని సహజశక్తిని కుంటుపరచే గడ్డకట్టిన విధానాలలోనూ కాక, శిశుమనస్తత్వమెరిగి శిక్షణ సాగించటం అలవర్చుకొంటున్నారు ఉపాధ్యాయులు.

కల్పనాశక్తి కృషి

చిత్రకళా తరగతులలో మొదటి రెండేళ్ళలోనూ, విద్యార్థి కల్పనాశక్తికి అంతకంతకు క్లిష్టమైన సమస్యలనిచ్చి వృద్ధిపరుస్తారు. రంగులస్వభావము, వాటి ఉపయోగము, [illegible]



ఓహియోలోని క్లీవ్‌లాండు ఆర్టు మ్యూజియంలో చిన్నపిల్లలు చిత్రలేఖనం చేస్తున్నారు.

వ్యంగ్యరచన

లాల్చీ-బుష్‌కోటు

నా లాల్చీకి [illegible] అహంభావముంది. అది తనని తాను పొగడుకోటం మొదలు పెట్టినా, ఎదుటివాళ్ళని తెగడటం మొదలు పెట్టినా దానికి అంతూ పొంతూ వుండదు. ఒక రోజున నా లాల్చీ వింతగా నవ్వటం మొదలు పెట్టింది. కారణమేమిటో తెలియక బేజారెత్తి నాలుగు వైపులా పారజూశాను. ఎదురుగా ఎండలో నిగనిగ మెరిసే బుష్‌కోటు ఒకటి కనిపించింది. బుష్‌కోటుమీద నా లాల్చీకి బలే కోపం. కోపంకూడా కాదు ఎకతాళి కూడా చేస్తోంది. నా లాల్చీ నవ్విన నవ్వులో కోపం, విరోధం, నిరసనా, చులకనా కలిసి ధ్వనించినై. ఊరుకోమని ఎంత చెప్పినా వినకుండా నా లాల్చీ విరగబడి నవ్వుతోంది. ఈ నవ్వు వింటే బుష్‌కోటు బుసలు కొడుతూ నా లాల్చీ మీదికి దూకుతుందేమోనని భయపడ్డాను. అప్పుడు నా లాల్చీ ఊరుకుంటుందా? రెంటికీ మధ్య పెద్ద రగడ అవుతుంది. "ఎందుకు? పోదాంపద మనదారినిమనం" అని లాల్చీని హెచ్చరించాను, బుజ్జగించాను. ఆఖరికి శాసించాను. కాని ఏం లాభం? అనుకున్నంతా జరిగింది. నా లాల్చీనవ్వువిని బుష్‌కోటుకి కోపం రానేవచ్చింది. మిసమిసమెరుస్తూ రుసరుసలాడుతూ "ఏమిటినీపని అగడంగావుంకే? ఏమిటా విరగబడినవ్వటం?" అని బుసలు కొట్టింది. కొంచెంకూడా జంకక్కర్లేకుండా నా లాల్చీ "నీకేం! నా యిష్టం వొచ్చినట్లు నవ్వుకుంటాను? భావకవులు మనసారా ఏడవటానికి స్వేచ్ఛ కావాలని గొంతుచించుకుని అరిచారు. నేనుకడుపార నవ్వటానికి స్వేచ్ఛ కావాలని కోరుతాను. నా నవ్వుకి నీ అడ్డేమిటి?" అని విరుచుకుపడింది.

"నవ్వుకో నాకేం? కాని నన్ను చూసి నవ్వుతున్నావు గనక నేనేసు జోక్యం చేసుకున్నాను?" అంది బుష్‌కోటు.

"బలే బాగుంది. దీన్నే సమ్మిడి..."

...ఏదో వేషాలమీద వ్యామోహాన్ని విసరలేని విలాస పురుషులు నిన్ను ధరిస్తున్నారనేనా నీకింత ఘాషా? వీసమైనా జాతీయతలేని నీకు మా దేశంలో చోటెక్కడిది? అసలు నిన్ను ఆదరించేవాళ్ళంటే నాకు ఒళ్ళు కాలి మంట. ఏ వ్యాపారంలోనో, ఏ పత్రికలోనో పదిరాళ్ళు పోగుచేసుకుని, ప్రజలని దోచుకునే వాళ్ళేకదా నిన్ను ధరిస్తున్నది? జీవితంలో నైతికంగాగాని ఆధ్యాత్మికంగాగాని లేశమైనా నైతికశక్తిలేని విలాసపురుషులేగదా నిన్ను ధరిస్తున్నది? వీసమైనా జాతీయతలేని, దేశమైనా నైతికశక్తిలేని భోగలాలసులేకదా నీదాసులు? ఈనాడు నిన్ను చూస్తుంటే చీదరపుడుతుంది. ఎక్కడ చూసినా మొండిచేతులతో నువ్వే కనబడుతూ!" అని అనర్గళంగా ఉపన్యసించసాగింది. బుష్‌కోటుకోపంతో బుసలుకొడుతోంది కాని లాల్చీ దానికంతాన్ని రెండుచేతులూ నొక్కేసి మాట్లాడనివ్వటం లేదు. చివరకి ఎల్లాగో పెనుగులాడుకుని "నీ గొప్పేమిటో చెప్పమ్మా? దేన్ని చూసుకుని నీకింత మిడిసిపాటు? నీ గుట్టు బట్టబయలు చేస్తాను ఏమనుకుంటున్నావో, జాగర్త. మునుపు దేశభక్తులు నిన్నాదరించారని గర్వపడుతున్నావు. కాని ఈనాడో? బూటకపు దేశనాయకులందరికీ నువ్వు బురఖావి. చీకటిబజారు షరాబులకి నువ్వు కవచానివి. సిగ్గులో తలనేలకేసి కొట్టుకుని చావక పైగా మాట్లాడుతావా?" అని బుష్‌కోటు బుసకొట్టింది.

"ఔరా! గర్వాంధకార ప్రమత్తా! ఎవరనుకున్నావు నన్ను చావమనడానికి? నీలాటివాళ్ళెందరో పుట్టారు, గిట్టారు ఇకముందు పుడతారు గిట్టుతారు. నేనుమాత్రం చెక్కుచెదరకుండా చిరంజీవిగా నిలిచిపోతాను. నాలోనే జాతీయోద్యమం పుట్టి పెరిగింది. నాలోనే ఎన్నో అమరకావ్యాలు, అద్భుత శిల్పాలు అంకురించినై. నేను జాతీయవీరులకీ కళారాధకులకీ అనూహ్యమైన అలంకారాన్ని. నువ్వో? మరూపివి. జాతిని నిర్జీవం చేసే చీడపురుగులకీ, వినాశం చేసే వేర్పు..."

"అమరేంద్ర"

"...కొయలవొంగంబే బుజాలుతడుముకోటం అంటారు" అని ఒకసారి మెటవిసిరి నా లాల్చీ తన జాతీయతని నెల్లడించుకుంది.


"షటప్" అంది బుష్‌కోటు.

[illegible]

...పురుసులకే సిస్టలేని సింగారానివి .." అంటూ నా లాల్చీ ఆవేశంతో మాటలతో మంటలు కురిపిస్తోంది. నా లాల్చీకి ఇంతటి [illegible]

[illegible]

బ్రహ్మపుత్రా నదిపై మొదటి రైలు వంతెన



బొంగాయిగాం వద్ద, బ్రహ్మపుత్రానదిపై ఈ మొదటి రైలు వంతెనను ఇంగ్లండులో బ్రిటిష్ కంట్రాక్టర్లు నిర్మిస్తున్నారు. ఈ వంతెనవల్ల నదీ తూర్పువొడ్డున ఉన్న కమాఖ్యాను గనులకు, పశ్చిమ తీరపు బర్మా, టర్కీలకు రహదారి ఏర్పడుతుంది. ఈ వంతెనపై మీటరుగేజ్ రైలుమార్గము, 18 అడుగుల వెడల్పు రహదారి ప్రక్క ప్రక్కనే ఉంటాయి.

ఏకాంక నాటికలు : వాటి విశిష్టత

పులగంపల్లి గోవిందరెడ్డి

ఆధునిక యుగ ప్రేరణంగానే, పెద్ద పెద్ద నాటకాలకంటె ఏకాంక నాటికల ఆవశ్యకత ఏర్పడింది. ...

పాత్రధారులు కూడా ఎక్కువ ఉండవు. ...

సనాతన వైదిక ధర్మము

గ్రంథకర్త: భగవాన్ దాసుగారు ప్రకాశకులు: ఆనందా పబ్లిషింగ్ హౌస్ కాశీ, పుటలు 128. వెల రూ 2.

హిందూమతమును, అనగా సనాతన వైదిక ధర్మమును నిర్వచించి అద్వైత ప్రధానసిద్ధాంతములను ఆంగ్లభాషలో వివరించి చెప్పు గ్రంథమిది. ప్రసిద్ధ జ్ఞానియు పాశ్చాత్య శాస్త్ర విశారదుడును అను బాబూభగవాన్ దాస్ గారు మతము విషయమై పాశ్చాత్యతత్వజ్ఞుల అభిప్రాయములను విమర్శించి సనాతన వైదిక ధర్మమే నవీన పాశ్చాత్య శాస్త్రజ్ఞానమునకు అనుగుణమైనది మాత్రమే గాక దానికంటె మెరుగని చెప్పుచున్నారు.

వేదము, ధర్మము, సనాతనము అను పదములకు విశేషవివరణ వ్రాయుచున్నారు. 'ఆత్మానమన్విచ్ఛయాస్తం వేదసవేదవిత్' యిత్యాది వాక్యములను పురస్కరించుకొని వేదమనగా ఆధ్యాత్మిక విద్యయనుచున్నారు. 'ధరణాత్ ధర్మః' యిత్యాది వచనములను పురస్కరించుకొని ధర్మము సర్వజగత్తుకు ప్రతిష్ఠ యనుచున్నారు. సనాతనమైనది పరమాత్మ యొక్క శేషమగు ఈశ్వర ప్రకృతి నుండి ఉద్భవించినది, ప్రకృతిపై ఆధారపడునది సనాతన మనుచున్నారు. "ప్రకృతే అయం యస్మాత్ ప్రతిష్ఠితః తస్మాత్ సనాతనో ధర్మః యిత్యేవమ కీర్తితః".

...

బులెటిన్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్

ప్రకాశకులు :-శ్రీ అరవింద ఆశ్రమం పుదుచ్చేరి.

...

గ్రంథ పరిచయం

...

"వసుంధర"

...

ముకుంద మాల

...

పంచాంగ స్వీకారం

...

గ్రామ వైద్యుల శిక్షణ పాఠ్యగ్రంథం

రచనా సంఘనియామకం

విజయవాడ, మార్చి 27 : ...

వారఫలాలు

ఏప్రిల్ 3 వ తేదీ మొదలు ఏప్రిల్ 9 వ తేదీ వరకు

గ్రహస్థితి

...

ధరలు

...

లగ్న ఫలాలు

మేషం (అశ్వని,భరణి,కృత్తిక,1వపాదం)

...

వృషభం (కృత్తిక 2, 3, 4 రోహిణి మృగశిర 1, 2 పాదాలు)

...

మిథునం (మృగశిర 3, 4 పాదాలు ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

...

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి ఆశ్లేష)

...

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

...

కన్య (ఉత్తర 2 3 4 పాదాలు హస్త, చిత్త 1, 2 పాదాలు)

...

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

...

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ జ్యేష్ఠ)

...

ధనుస్సు (మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 పాదం)

...

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు)

...

కుంభం (ధనిష్ఠ 3,4 పాదాలు శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

...

మీనం (పూర్వాభాద్ర 4 పాదం ఉత్తరాభాద్ర, రేవతి)

...



'ఆలివర్ ట్విస్టు' చిత్రంలో ఆలివర్ ట్విస్టుగా నటించిన రాబర్టు న్యూటన్.



'ఆలివర్ ట్విస్టు' చిత్రంలో ఒక రసవత్తర సన్నివేశం.

వింత జంతువులు

ప్రపంచ ఇతిహాసాలతో విచిత్రరూపకల్పన

రచన
జి. రామచంద్రరావు

[illegible]

పడవక్కరలేదు. ఇట్లాగే 'మాస్టడాన్' అనే పూర్వయుగపు ఏనుగుల కళేబరాలు సైబీరియాలోని ఊబినేలల్లో మంచులో గడ్డకట్టుకొనిపోయి, మంచుగడ్డలో దాని బడ్డ పండ్లమో స్తరు ఎంతమాత్రమూ చెడకుండా కనిపించగా, కొద్దికాలంకిందట అక్కడి వేటగాళ్ళు వాటి మాంసాన్ని [illegible]

విన్నానని చెప్పటంలో కొన్ని నెలలవరకు ఆడవుల్లో రాత్రి 'కప్పా' జాతి అవుతుంది. అపరగుత్తంతుడు అంగమేఖావిూద, అంతరిక్షంలోనూ ఎగిరిపోయి తన [illegible]

చెప్పుతున్నవని అంగీకరించక తప్పదా అనిపిస్తుంది. మనదేశంలో తాచుపాముల్ని చంపి దహనంచేసేవరకూ భయపడ్తట్లే, ఉత్తరమెరికా ఆదివాసులు వీటిని చంపినప్పుడు మంత్ర తంత్రాలతో ప్రాప్తిపెడతారు.

దక్షిణాఫ్రికా అడవుల్లో 'హాయనా' అనుడే జంతువు [illegible]

[illegible]

నగరంలో సినిమాలు

సన్	'యోగి వేమన'
సాగర్	'షహీద్'
వెల్లింగ్టన్	'ఘరీ'
స్టార్, మహారాణి, సయాని	'నల్లతంబి'
పారగన్, లక్ష్మి	'వేలైక్కారి'
ప్రభాత్	'రోమియో జూలియట్'
బ్రాడ్వే	'మనోన్మణి'
సినిమా సెంట్రల్	'కన్నగి'
క్రౌన్	'రాజముక్తి'
ఎలెక్ట	'శక్ దేర్'
సరస్వతి	'భక్తి'
Casino:	'Frankenstein'
Minerva:	'The time, and the Place and the Girl'
New Elphinstone:	'The Red Shoes'
New Globe:	'The Pale Face'
Koxy:	'Hamlet'

ఆయుర్వృద్ధికి తక్కువ ఆహారం

లండన్, మార్చి 30: రష్యాలో జన్మించిన ఒక లండన్ యువతి హిమాలయాలలో నూరు సంవత్సరాలకు పైబడ్డ వయస్సు కలిగి ముప్పై సంవత్సరాల వయస్సు కలిగినవారివలె దృఢంగా ఉన్న స్త్రీ పురుషులను [illegible]

[illegible]

స్వతంత్ర భారతదేశంలో జాతీయ విద్య

స్వాతంత్ర్య సిద్ధికి ముందు భారత విద్యావిధానంపై ఒక పెద్దభారం పడింది. విదేశీయులు తమ పరిపాలనా సౌకర్యంకోసమే మన యువకులకు విద్యాసౌకర్యాలు కల్పించారు. విద్యార్థుల శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శక్తులను పెంపొందించి వారికి పరిపుష్టత చేకూర్చవలెననే అభిలాష విదేశీయులకు లేకపోయింది. కనుక స్వతంత్ర భారతంలో విద్యావిధానము మార్చు చెందాలి. ఇంకనూ తిరిగి స్వస్వరూపం పొంది ప్రపంచరాజ్యాలలో ఖ్యాతి సంపాదించి ప్రపంచానికి ఆధ్యాత్మిక నాయకత్వం వహించవలెనంటే, ఎట్టి ఆలస్యమూ లేకుండా జాతీయ విద్యావిధానాన్ని పునర్నిర్మాణం చేసుకోవాలి. మనదేశపు సంప్రదాయానికి, ఆదర్శాలకూ అనువైన విద్యావిధానం అవలంబించకుండా భారతదేశాన్ని దృఢమైన పునాదిపై పునర్నిర్మాణం చేయడం సాధ్యం కాదు.


స్వతంత్ర భారతంలో ఏర్పడవలసిన విద్యావిధానానికి మూలసూత్రాలేటివి? [illegible]

సామర్థ్యములపై ఆధారపడేటట్లు చేసే జాతీయ విద్యావిధానం ద్వారా భారతదేశం తన ఖ్యాతిని తిరిగి సంపాదించుకో గలుగుతుంది. స్వతంత్ర భారతానికి జాతీయ విద్యా విధానం ఏర్పాటుచేయడంలో మనం ఉపాధ్యాయుల నియామకంలోనూ, శిక్షణలోనూ అత్యంత శ్రద్ధ వహించవలసి ఉంటుంది. డిగ్రీలకు లేనిపోని ప్రాముఖ్యం ఇవ్వక, అధ్యాపకుడి శీలసంపదకు ప్రాధాన్యం ఇవ్వాలి. అది కూడా కాక, విద్యా నిరపటంలో ప్రత్యేకమైన అభిరుచి, మానాలూ, అనుభవం కలవారే స్కూళ్ళలోనూ, కాలేజీలలోనూ అధ్యాపకులుగా నియమించ బడాలి. ప్రస్తుతం అధ్యాపకవృత్తి నిరుద్యోగులైన విద్యావంతులకు తుది శరణ్యంగా ఉంటున్నది. ఈ దుస్థితికి కొంతవరకు అధ్యాపకుల తక్కువ జీతాలే కారణమైనప్పటికి ఇతర కారణాలు లేక పోలేదు. విద్యావ్యాప్తియందు గౌరవము, మర్యాద, ఉత్సాహము గలవారు ఈ వృత్తిలోకి రావడం లేదు. [illegible]

(10-వ పేజీ చూడుడు)

ఆచార్య శ్రీమన్నారాయణ్ అగర్వాల్

[illegible]



బ్రిటిష్ పార్లమెంటులో ప్రతికూలపక్ష ఉపనాయకుడు ఆంథొనీ ఈడెన్, ఈ నెల 22-వ తారీఖున ఇండియా కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ అఫైయిర్స్ వారి ఆధ్వర్యమున జరిగిన సభలో ఉపన్యసించినప్పటి దృశ్యం.

జాతీయ విద్య

9 వ పేజీ తరువాయి

కారకగా, విరామకాలాన్ని సద్వినియోగ పరచుకొను ప్రధానంగాను ఉండాలి. కాయకష్టానికి, మేధస్సుకి ప్రాధాన్యం ఉండాలి ఈ శరీర శ్రమాసంయమాల వల్ల విద్యార్థుల సహజ ప్రేరణలు అణచి వేయబడక, విద్యార్థుల భావిగృహస్థ పౌర జీవితాలకు ఉపకరించాలి.

ప్రాచీన విద్యావిధానంలో ముఖ్యంగా ఎంచవలసిన మూలక అంశం ఏమిటంటే, జాతీయ సంస్కృతి రక్షించబడి పరిణతి చెందడం. భారతదేశంలో ఇంగ్లీషు విద్య వ్యాపించిన దానికి దుష్ఫలితంగా యువకులలో జాతీయ సంస్కృతీ సంప్రదాయాలపట్ల గౌరవ విశ్వాసాలు హరించినవి. ఇంగ్లీషు భాషలో విద్యాబోధన జరగడంగా, విద్యాక్రమంలో పాశ్చాత్య భావాలకూ, సంస్కృతికి ప్రాబల్యం హెచ్చి జాతీయభావాలకూ సాహిత్యానికీ అవకాశం లేకపోవడమూ ఈ దుస్థితికి కారణభూతాలైనవి. బ్రిటిషువారి ఆధిపత్యంలో భారతీయ విద్యార్థులలో ఆత్మవిశ్వాసంకూడా నశించింది. స్వరాజ్యం వచ్చింది కనుక మన భావదాస్యం తొలగిపోవాలి. జాతీయ సంస్కృతి పునరుద్ధరింప జేయవలసిన బాధ్యత హెచ్చుగా భారతవిద్యా సంస్థలపై ఉన్నది. ఈ సంస్థలకు కొన్ని సూచనలు:

(అ) విద్యా ప్రణాళికలో భారతీయ బోధనలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వబడాలి. సాహిత్యమూ, చరిత్రా, తత్వశాస్త్రమూ, అర్థశాస్త్రమూ, రాజకీయ శాస్త్రమూ, వాణిజ్యశాస్త్రమూ, కళలూ మొదలైనవి భారతీయ దృక్పథంలో బోధించబడాలి పాశ్చాత్యభావాలను తారతమ్య పరిశీలనకు మాత్రమే విద్యార్థులు తెలుసుకోవచ్చును గాని విద్యా ప్రణాళిక భారతీయ భావ సంస్కృతుల పునాది పైనే ఆధారపడాలి.

(ఆ) విద్యా ప్రణాళికలో జరగవలసిన ఈ పరివర్తనను పురస్కరించుకొని పాఠ్యగ్రంథాలు మారిపోవాలి. ఇప్పటి పాఠ్యగ్రంథాలు పాశ్చాత్యులు పాశ్చాత్య దృష్టితో రచించినవి.

(ఇ) విద్యాభ్యాసం ప్రాంతీయభాషలలోనే జరగాలి. ఇంగ్లీషుభాషలో విద్యాభ్యాసం జరగడం మూలంగా దేశీయ భాషల పరిణామం నిలిచిపోవడమే కాక, విద్యార్థులలో పాశ్చాత్య భావబీజాలు కూడా నాటుకొన్నవి. అయితే విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్య నేర్చుకొనేవారికి ఇంగ్లీషు భాషనిర్బంధం చేయవచ్చును.

(ఈ) విద్యార్థులు భారతీయులు రచించిన పాఠ్యపుస్తకాలతోపాటు మహాభారతం, రామాయణం, కౌటిల్యుని భాగవతం.

అర్థశాస్త్రం మొదలగు ప్రాచీన గ్రంథాలు పఠించాలి.


(ఉ) విశ్వవిద్యాలయాలు ప్రాచీన భారత కళలను ఆదరించి, విద్యార్థులు చిత్రలేఖనమూ, శిల్పమూ, వాస్తుకళా, నృత్యమూ, గానమూ మొదలైన కళలను అవగాహన చేసుకొని ఆనందించేలాగు చేయాలి.

(ఊ) విశ్వవిద్యాలయాలలోనూ, కళాశాలలోనూ జరిగే స్నాతకోత్సవం మొదలైన సమావేశాలలో భారతీయసంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించాలి. స్నాతక సభలలో పట్టభద్రులు మొదలైనవారు ధరించే గౌనులూ, టోపీలూ మొదలైనవి భారతీయదృష్టిలో వికృతంగా కనిపిస్తవి. అంతకన్న అందమైన శాలువలూ, తలపాగాలూ ఆచారంగా పెట్టడం మంచిది.

ఇవి మనం యోచించదగిన అంశాలు. ఇంతకన్న వివరంగా చర్చించడానికి కిది తరుణం కాదు. ఆఖరుకు నేను భారత ప్రభుత్వంవారికి విన్నవించేదేమంటే, మన జాతీయ సంస్కృతీ సంప్రదాయాల దృష్టినుంచి విద్యా సమస్య అంతా సింహావలోకన చేయండి. స్వతంత్ర భారతంలో స్వదేశీ పద్ధతులపైన విద్యావిధానం ఏర్పాటు కావడం అత్యవసరం. భారత దేశం స్వతంత్రమైనది వేడుక కొరకు కాదు నూతనప్రపంచ వ్యవస్థ నిర్మించడంలో మనదేశం ప్రముఖ పాత్ర నిర్వహించవలసి ఉన్నది. కనుకనే మన దేశం పాశ్చాత్యదేశాలను గ్రుడ్డిగా అనుసరించరాదు. మహాత్మాగాంధీ బోధనలనూ, ఆర్యఋషుల బోధనలనూ అనుసరించి భారతదేశం విశ్వశాంతీ, విశ్వానందమూ, సాధించడానికి గాను ఇతర దేశాలకు మార్గదర్శిగా నిలబడాలి.

రాయదుర్గం పట్టణకాంగ్రెస్ ఎన్నికలు

రాయదుర్గం, మార్చి 31: ఈ పట్టణ కాంగ్రెస్ సమావేశం నిన్న కె. శేషప్ప గారి అధ్యక్షతను జరిగెను. కొత్తసంవత్సరానికి శ్రీ. నాగిరెడ్డి గారు అధ్యక్షులుగను, కె. శేషప్పగారు కార్యదర్శిగను ఎం. వి. కాంతిశెట్టిగారు సహాయ కార్యదర్శిగను ఎన్నుకోబడిరి.



గవర్నర్ భావనగర్ మహారాజా గారు గత మాసం గుడివాడ వెళ్లినప్పుడు గౌరీశంకర్ సినిమాహాలులో స్థానిక పురపాలక సంఘం సన్మానమిచ్చినప్పటి దృశ్యం.

నగరిఫిర్కా అభివృద్ధి సంఘ సమావేశం

గతసంవత్సర కార్యక్రమ సమీక్ష

నగరి, మార్చి 30: ఈఫిర్కా అభివృద్ధి సంఘసమావేశం ఎస్. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను పన్నూరులో జరిగెను. గతసంవత్సరం యీఫిర్కాలో అభివృద్ధి ప్రణాళికకింద జరుపబడిన కార్యక్రమమును ఆయా శాఖాధికార్లు వివరించి చెప్పుచూ, వచ్చేసంవత్సరంలో జరుపవలసిన కార్యక్రమాన్ని గురించి తెలియజేసిరి. ఈగ్రామంలో సహకారశాఖవారిచే గత 25 న ప్రారంభింపబడిన తోళ్ల పరిశ్రమనుగురించి సహకార శాఖాధికారి తెలియజేయుచు వాటిలో తయారైన తోళ్ల సంచులు, జోళ్లు ప్రదర్శించిరి. వచ్చేనెలనుంచి యీ పరిశ్రమ భారిగా జరుగునని వారు తెలియజేసిరి. తోళ్ల పరిశ్రమకు ప్రభుత్వం రు 500 లు విరాళమొసంగెను. ఇంతవరకు యీఫిర్కాలో 6 చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేయబడినవనీ, సంఘాలు లేనిచోట్ల జూన్ నెల ఆఖరులోగా ఏర్పాటు చేయుటకు ప్రయత్నాలు జరుగుచున్నవనీ, ఎలకాటూరు హరిజనులకు సహకార సంఘం తరఫున ఇండ్లు కట్టించుటకు స్థలం కొనుచున్నామనీ, యీపనికూడ శీఘ్రంలో పూర్తికాగలదనీ సహకార శాఖాధికారి చెప్పెను. జిల్లాబోర్డు ఇంజనీరు మాట్లాడుచూ, యీఫిర్కాలో రోడ్లులేని గ్రామాలకు రోడ్లువేయుట పూర్తికావచ్చుచున్నదనీ, యీఫిర్కాలో రోడ్లకు ప్రభుత్వం రు 49 వేలు మంజూరు చేసినవనీ, యింతవరకు రు 35 వేలు ఖర్చు అయినదనీ, ఫిర్కా అభివృద్ధికింద ప్రభుత్వం రు 50 వేలు మంజూరు చేసిందనీ, నగరిలో రహదారి బంగళాకట్టించుటకు అన్నిఏర్పాట్లు పూర్తిఅయినవనీ, పనికూడ శీఘ్రంలో ప్రారంభించబడుతుందనీ, చెప్పిరి. శ్రీ ఎ. మురుగేశ మొదలిగారు మాట్లాడుచూ, సత్రవాడవద్ద కుశస్థలీ నదికి ఒకడామును కట్టించవలెనని సూచించిరి. శ్రీ కె. చెంగల్రాయరెడ్డి, పన్నూరువద్ద ఒక డామును కట్టించవలెనని కోరిరి. ఈ రెండువిషయమై ప్రభుత్వంతో సంప్రదించి తగుఏర్పాట్లు చేయుదుమని అధ్యక్షులు తెలియచేసిరి. ఈ రెండుడాములు నిర్మింపబడేయెడల యీ ఫిర్కాలో పైరులకు నీటికొరత తీరగలదనిరి.

కొందరురైతులు యీ ఫిర్కాలోని చెరువులను, కసంకాల్వలు మరమ్మతు పాడైపోతున్నవనీ, వాటిని మరమ్మతు చేయవలసిందనికోరగా, అధ్యక్షులు యీఫిర్కా జమీందారీ ప్రాంతంలో చేరి ఉండటం వలన కటిటనిభారిగా డబ్బు ఖర్చుపెట్టి మరమ్మతుచేయుటకు వీలులేదనీ, యెస్టేటు పూర్తిగా మరమ్మతు అగుటకు కొంతకాలం పట్టుననీ, కైతు ననంతవరకు ప్రజలే కటినిచేసుకొనుటకు ప్రయత్నించవలెనని తెలియజేసిరి. సమావేశమునకు హాజరైన అధికార అనధికార్లకు శ్రీ వరదారెడ్డి అల్పాహార విందొసగిరి.

కాళహస్తి పట్టణకాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

కాళహస్తి, మార్చి 29: ఈ పట్టణ కాంగ్రెస్ కార్యవర్గసమావేశం, వల్లం మునుస్వామిగారి అధ్యక్షతను మొన్న జరిగెను. జాతీయవార కార్యక్రమంలో గాంధీజీ స్మారకనిధి వసూళ్లు ప్రాముఖ్యతగా కృషిచేయుటకు నిశ్చయం చేయబడెను. యానాదుల అభివృద్ధికి కృషిచేయుచున్న కె. ఎం. సుబ్బుచెట్టి గారి అకాలమరణమునకు సంతాపం తెలియ చేయుచూ ఒక తీర్మానం చేయబడెను.



రాష్ట్ర శాసనసభల కాంగ్రెస్ పక్షానికి నూతన నాయకుడు కుమారస్వామి రాజా గారు; ప్రక్కన డా॥ సుబ్బరాయన్ గారు; ఎన్నిక ఫలితాన్ని ప్రకటించగానే తీసిన చిత్రం.

రాష్ట్రమంతటా హరిజన దినోత్సవాలు

కడప, మార్చి 31: నిన్న యిక్కడ హరిజనదినోత్సవం జరిగెను. సాయంకాలం ఎస్. కృష్ణస్వామిగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగెను. జిల్లాకలెక్టరు గారు హరిజనులకు ఫలములను పంచి పెట్టిరి.

తిరుపతిలో ఉగాదినాడు హరిజన దినోత్సవం జరుపబడెను. చిత్తూరుజిల్లా హరిజన సేవా సంఘకార్యదర్శి పి. రాధాపతిగారు యీ దిన ప్రాముఖ్యమును గురించి, యీదినము హరిజనదినోత్సవముగా ప్రభుత్వంనిశ్చయించుటకు గల కారణములను గురించి తెలియజేసిరి.

చికాకోల్‌లో నిన్న హరిజనదినోత్సవం జరిగెను సాయంకాలం చల్లా నర్సింహంగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో పోలీసు సబిన్స్పెక్టరు, తాసిల్దారు, గరిమెళ్లకృష్ణమూర్తి, టి. రాఘవదాసు, జిల్లాకాంగ్రెస్ కార్యదర్శిగార్లు హరిజనాభ్యుదయమును గురించి ప్రసంగించిరి.

గుంటూరులో ఉగాదినాడు కలెక్టరు శ్రీ టి. ప్రభాకరరావు నాయుడుగారి అధ్యక్షమున హరిజన దినోత్సవం జరిగెను. మునిసిపల్ ఆఫీసు ఆవరణలో మునిసిపల్ హరిజన కార్మికులకు కమీషనరుగారు ఖాదీవస్త్రములు పంచిపెట్టిరి. సాయంకాలం జిల్లాజడ్జిగారి అధ్యక్షతను గాంధీ పార్కులో బహిరంగసభ జరిగెను.

నెల్లూరులో నిన్న హరిజనదినోత్సవం సాయంకాలం జిల్లాకలెక్టరు ఆర్. ఎస్. మలయప్పన్ అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. హరిజనాభ్యుదయమును గురించి పలువురు ప్రసంగించిరి. హరిజన బాల బాలికలకు పోటీ పందెములు పెట్టి, అందులో గెలుపు పొందినవారికి బహుమతులొసంగిరి. రాత్రి 'విప్రనారాయణ' నాటకం వేసి, హరిజనోద్ధరణకు ధనం వసూలు చేసిరి.

కావలిలో డిప్యూటీ కలెక్టరు వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతను హరిజన దినోత్సవం సందర్భంలో బహిరంగ సభ జరిగెను. జాతి సన్యాసులు, హరిజనులు కలసి భోజనం చేసిరి

జగ్గయ్యపేటలో పట్టణ హరిజన సేవా సంఘం ఆధ్వర్యమున హరిజన దినోత్సవం జరుపబడెను.

గుడివాడలో హరిజన దినోత్సవం సందర్భమున జరిగిన సభలో కాపూరి వెంకయ్య, బస్తుల ప్రసాదరావు గార్లు హరిజనోద్ధరణను గురించి ప్రసంగించిరి.

నగరిలో పంచాయతీ బోర్డు ఆధ్వర్యమున హరిజన దినోత్సవం జరిగెను. సాయంకాలం జరిగిన సభలో హరిజన వాడలో పరిశుభ్రంగానున్న ఇండ్లకు, శుచిగానున్న స్త్రీ, పురుషులకు, బహుమతులొసంగబడెను.

పెద్దాపురంలో హరిజనదినోత్సవం సందర్భమున డేనియల్‌గారి అధ్యక్షతను సభ జరిగెను. హరిజనులకు మిఠాయిపంచబడెను.

నందిగామలో తాలూకా తాసిల్దారు యాజమాన్యాన, హరిజన దినోత్సవం జరిగెను. హరిజనులు దేవాలయంలో ప్రవేశించుట కూడ జరిగెను. హరిజనాభ్యుదయమును గురించి పలువురు ప్రసంగించిరి.

ఒంగోలులో నిన్న హరిజన దినోత్సవం జరుపబడెను. హరిజనులు దేవాలయంలో ప్రవేశించుట కూడ జరిగెను. సాయంకాలం జిల్లా మున్సిఫ్‌గారి అధ్యక్షతను సభ జరిగెను.

చింతలపూడిలో ఉగాదినాడు వేణుగోపాలస్వామి ఆలయంలో హరిజన దినోత్సవం సందర్భాన హరిజనులకు ప్రవేశమొసంగబడెను. గ్రామంలోని బావుల నుండి నీరు వాడుకొనుటకు కూడ హరిజనులకు అవకాశమివ్వబడెను.

హనుమకొండలో హరిజనదినోత్సవం సందర్భాన జరిగిన సభలో హరిజనాభ్యుదయమును గురించి పలువురు ప్రసంగించిరి.

నర్సాపురంలో సబ్‌కలెక్టరు గారి అధ్యక్షతను హరిజనదినోత్సవం సందర్భాన బహిరంగ సభ జరిగెను. పలువురు హరిజనోద్ధరణను గురించి ప్రసంగించిరి.

మచిలీపట్నంలో పురపాలక సంఘాధ్యక్షులు రాళ్ళపల్లి అచ్యుతరామయ్యగారి అధ్యక్షతను హరిజనదినోత్సవం సందర్భాన బహిరంగ సభ జరిగెను. కె పి. మల్లికార్జునుడు, కె. ఆంజనేయులు, క.ఎ. శాస్త్రులు గార్లు హరిజనాభ్యుదయమును గురించి ప్రసంగించిరి.

గుడివాడ తాలూకా కనుమూరులో కాంగ్రెస్ సేవాసంఘం ఆధ్వర్యమున ఉగాదినాడు హరిజనదినోత్సవం జరిగెను.

బ్రిటనుకు 83 కోట్ల 10 లక్షల పౌన్లు మిగులు

లండన్, మార్చి 31: నేటి రాత్రితో అంతమైన ఆర్థికసంవత్సరమున బ్రిటనుకు 83 కోట్ల 10 లక్షలపౌనులు మిగులు కన్పట్టెను. అంచనా వేసినదానికంటె యిది 4 కోట్ల 20 లక్షల పౌన్లు హెచ్చు.

గత సంవత్సరముకంటె ఈ సంవత్సరము ఆదాయము 16,17,31,551 పౌన్లు హెచ్చెను. ఆదాయము 400,70,00,000 పౌన్లు బడ్జెటు యేర్పాటు కంటె 4,20,00,000 పౌనులు. ఖర్చు 317,60,00,000 పౌన్లు. అనగా అంచనా వేయబడినదానికంటె 20 కోట్లు హెచ్చు.

కామన్వెల్తుతో భారత సంబంధంపై కెనడా వైఖరి

లండన్, మార్చి 31: కామన్వెల్తు సమావేశంలో ప్రధానమంత్రి ప్రాతినిధ్యం వహించనిదేశం, కెనడా ఒకటే అయినప్పటికీ, సమావేశంలో చర్చింపబడే విషయాలపైనా ముఖ్యంగా భారత, పాకిస్తానులకు కామన్వెల్తుతో ఉండే భవిష్యత్ సంబంధంపైనా కెనెడియనులు అధికంగా శ్రద్ధను చూపుతున్నారు.

పురాతన సంబంధాలను విచ్ఛిన్నంగా చేసుకోవాలనే సంకల్పం భారతదేశానికి లేదనీ, కొన్ని సందర్భాలలో ఇప్పుడు ఉన్న సంబంధాలను దృఢతర చేసుకోవాలని భారతదేశం కోరుతున్నదనీ వెలువడుచున్న సూచనలకు కెనేడియనులు హర్షిస్తున్నారు.

స్పర్థలతోనూ, విభేదాలతోనూ ప్రపంచం నిండియున్న సమయంలో భారతదేశం ప్రకటించిన కోరికను తేలికగా మాంట్రియల్ "మాంట్రియల్ స్టార్" పత్రిక వ్రాసింది. బ్రిటిషు రాజులో సంబంధాన్ని కెనేడియనలందరూ వాంఛిస్తారని ప్రకటిస్తూ ఈ పత్రిక ఇలా సూచించింది "కామన్వెల్తు దేశాలకు చిరకాలముగా ఉన్న సంబంధాలను దృఢపరచి, కామన్వెల్తును విస్తృతంచేయడానికి మార్గాన్వేషణ చేయడానికై వచ్చేవారంలో జరిగే ప్రయత్నాలకు ప్రతి కెనేడియనూ స్వాగతమిస్తాడు." —గ్లోబ్.

జర్నలిజంపరీక్ష

ఇదివరకు జరిగిన జర్నలిజం డిప్లమా పరీక్షలో ఫైలయినవారికి తిరిగి ఏప్రిల్ 28 వ తేదీన మదరాసు విశ్వవిద్యాలయం వారు తిరిగి పరీక్ష చేయుదురు. (చదాకు పెనేకానుసులో) దరఖాస్తులు ఏప్రిలు 4వ తేదీలోగా రిజిష్ట్రారుగారికి దరఖాస్తులు పెట్టుకోవలెను.

కలకత్తాలో లార్డు లిస్టోవెల్

కలకత్తా, మార్చి 31: బ్రిటిషుప్రభుత్వ వలసలమంత్రిలార్డు లిస్టోవల్ ఆస్ట్రేలియా, న్యూజీలాండుల ప్రధానులతోనూ, రక్షణ మంత్రులతోనూ సంభాషణలు ముగించుకొని లండను తిరిగిపోతూ మార్గమధ్యాన కలకత్తాలోజరిగి పత్రికావిలేఖరులతో, తాను వచ్చినపని తృప్తికరంగా జరిగిందనీ, గతఅక్టోబరులో లండనులో జరిగిన కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో ఏర్పడిన కొన్ని సమస్యలనుగురించి మాట్లాడేరాగల కామన్వెల్తుసమావేశానికి మార్గం సాఫీ చేయడానికి తాను వచ్చాననీ, ఈ సంభాషణల వివరాలు బయటపెట్టి వీలులేదనీ, సంభాషణల ఫలితాలు బ్రిటిషుప్రధాని అట్లీకి నివేదిస్తాననీ అన్నాడు.

ఆయన జవహర్లాలును అధికంగా ప్రశంసిస్తూ, స్వాతంత్ర్యం వచ్చినతరువాత ఇండియాలోజరిగిన అద్భుతమైన అభివృద్ధికి జవహర్లాల్ నెహ్రూ, ఆయన సహచరులూ అభినందనీయులని అన్నాడు.

మలయానుగురించి చెబుతూ, అక్కడి పరిస్థితినిగురించి తాను మాల్కొమ్ మెక్డొనాల్డుతో మాట్లాడాననీ, అక్కడి పరిస్థితి క్రమంగా బాగుపడుతున్నట్లు ఆయన చెప్పాడనీ, అక్కడ అధికసంఖ్యాకులుగా ఉన్న మలయనులూ, భారతీయులూ, చైనావారూ శాంతినెలకొల్పడానికి ప్రభుత్వంతో సహకరిస్తున్నారనీ లార్డు లిస్టోవెల్ చెప్పాడు.

విమానశాఖ వార్షికోత్సవం

రాజాజీ సందేశం

అంబాలా, ఏప్రిల్ 1: భారతీయ వైమానికశాఖ 16 వ వార్షికోత్సవ సందర్భమున నేడిక్కడ ఇండియా గవర్నర్ జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు, వైమానిక శిక్షణలో కృతార్థులైన విద్యార్థులకు పట్టములను, పతకములను ఉత్తమ తరగతిలో ఉత్తీర్ణులైన వారికి బహుమతులను, బహూకరించిరి. రాజాజీ కాడెట్లను అభినందించుచూ ఇట్లు ఉపన్యసించెను: "వైమానికులు మామూలుగా నూటికి 90 పాళ్లు ఆపదలను ఎదుర్కొంటూ కాలం గడుపుచుందురు. మిగతా 10 పాళ్లు మాత్రమే ఇంటిపట్టున గడుపుతారు. కాని మీరు మాత్రం జీవితం యావత్తు ఆపదలలోనే వెళ్ళబుచ్చుదురు. భగవంతునియెడ విశ్వాసంతో మీ విధ్యుక్తమును మీరు నిర్వర్తించండి. అప్పుడు మీ కేమీ భయముండదు. మీరు అందరూ పెద్దమనిషితనంగా బ్రతకడం నేర్చుకోవాలి. సరిగా బ్రతకడం పోరాటంలో మరణించడం కన్న చాలా కష్టం. మీ అందరికి నా ఆశీస్సులు." ఈ ఉత్సవమునకు సర్వసేనాని కరియప్ప, తూర్పుపంజాబు గవర్నరు త్రివేది ప్రభృతులు హాజరైరి.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the andhra Patrika Press, No. 7, Thambu Chetty St, G. T. Madras